www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 303 | మంగళవారం 16, జులై 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

సచివాయంలోకి చొచ్చుకుని పోయే యత్నం రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్ అరెస్టులను ఖండించిన కెటిఆర్





## రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు

వార్త 2లో



## స్థానిక ఎన్నికలపై

# సిఎం రేవంత్ దృష్టి

- బిసి రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ
- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

పేజీ 2లో





## తెలంగాణలోనూ ఇక బస్సు ఛార్జీల పెంపు తప్పదు

వార్త 2లో



భవిష్యత్తు తరాల కోసం

## మొక్కలు నాటాల్సిందే

- ప్రభుత్వాలు కూలుస్తామంటే ఊరుకోవాలా?
- బండి సంజయ్, కెటిఆర్‌ల తీరుపై మండిపడ్డ పొన్నం

పేజీ 2లో

భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల్లో 43 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు.



పేజీ 2లో

## రసాభాసగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

ప్రోటోకాల్ పాటించలేందటూ ఎమ్మెల్యే సబిత నిరసన



## పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా ?

- కెసిఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- కృత్రిమ ఉద్యమాలతో విద్యార్థులను రెచ్చగొట్టే కుట్రలు
- ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

పేజీ 2లో

పదేళ్లుగా తెలంగాణలో నిరంకుశ పాలన నడిచిందని.. కేసీఆర్ ఇనుప కంచలు వేసి ప్రగతి భవన్ రానీయకుండా చేశారని తెలంగాణ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి అన్నారు. బుల్డోజర్లు పెట్టి రేవంత్ రెడ్డి ఇనుపకంచెలు తొలగించారని తెలిపారు. కృత్రిమ ఉద్యమాలను మాజీ సీఎం కేసీఆర్ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.



## రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ

వార్త 5లో



## ఏఐసీసీ డైరెక్షన్ మేరకే చేరికలు

పేజీ 2లో

## భారాసాను వీడిన మరో ఎమ్మెల్యే

కాంగ్రెస్‌లో చేరిన గూడెం మహిపాల్ రెడ్డి

కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్



వార్త 5లో

# రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

## రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్ధిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్‌ఎంజీ, ఎల్‌ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది. అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

# తెలంగాణలోనూ ఇక బస్సు ఛార్జీల పెంపు తప్పదు

## కర్నాటక తరహాలో అంటూ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: కర్ణాటకలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. బస్సు ఛార్జీల పెంపుపై కర్ణాటకను తెలంగాణ అనుసరించే రోజు ఎంతో దూరంలో లేదని పేర్కొన్నారు. ఎక్స్(ట్విటర్) వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఏదైనా ఉచితంగా ఇస్తామంటున్నారంటే మరో ఆలోచనతో తీసుకెళ్తున్నట్లేనని తెలిపారు. ఉచితంగా ఇస్తామన్నారంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కర్ణాటకలో బస్సు టికెట్ ఛార్జీల్ని పెంచేందుకు కేఎస్‌ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ బస్సుల్లో ఛార్జీల పెంపు అనివార్యమని కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్ఆర్ శ్రీనివాస్ ఇటీవల తెలిపారు. 15 నుంచి 20శాతం మేర ఛార్జీల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు ఆయన చెప్పారు. 'ఇంధనం, ఆటో విడిభాగాల ధరలు గణనీయంగా పెరిగాయి. 2019 నుంచి బస్సుల్లో టికెట్ ఛార్జీల్ని పెంచలేదు. 2020 నుంచి కేఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ జరగలేదు. అందువల్ల టికెట్ ధరలను పెంచడం తప్పడం లేదు. గత మూడు నెలల్లో కార్పొరేషన్‌కు రూ.295 కోట్ల నష్టం వాటిల్లింది. 40 కొత్త ఓల్వో బస్సుల్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ఇప్పటివరకు 600 సాధారణ బస్సుల్ని కొనుగోలు చేశాం' అని తెలిపారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాల్సిందే

## ప్రభుత్వాలు కూలుస్తామంటే ఊరుకోవాలా?

## బండి సంజయ్, కెటిఆర్‌ల తీరుపై మండిపడ్డ పొన్నం

**కరీంనగర్,**

భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల్లో 43 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ అలవాటు అందరి జీవితంలో భాగం కావాలని కోరారు..ప్రభుత్వం మొక్కలు పంపిణీ చేస్తోంది. ఎన్ని చేసినా ప్రజల సహకారం కావాలి. కాలుష్యం తగ్గి వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే అందరూ దీనిపై దృష్టి సారించాలి. ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలి. ఇది ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల కార్యక్రమంగా, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. భాజపా ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోవాలా? డిసెంబర్ 3 వరకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే ఆలోచనే లేదు. ప్రభుత్వాన్ని కూల్చుతామని మీరంటుంటే.. నిలబెట్టడానికి వారు వస్తున్నారు. మేం ధర్మం తప్పలేదు.. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలు. కులగణనపై మరో రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బండి సంజయ్, కేటీఆర్ తీరు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టే ఉందన్నారు. బీజేపీలో చేరాలంటే రాజీనామా చేసి పార్టీలో చేరాలన్న బండి సంజయ్ కు కౌంటర్ ఇచ్చారు పొన్నం. బీజేపీ కూల్చిన ప్రభుత్వాల్లో ఎంత మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే..చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు మంత్రి పొన్నం. తాము ధర్మం తప్పలేదని.. కుల గణనపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. డిసెంబర్ 3 వరకు ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆలోచన తమకు లేదన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామని బీఆర్ఎస్ అంటుంటే....నిలబెట్టడానికి ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలని అన్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ కు చెందిన 9 మంది ఎమ్మెల్యేలు, ఆరుగుగు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసింది. మరో ఐదారుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్దంగా ఉన్నారని తెలుస్తోంది.

# పదేళ్ల పాటు నిరంకుశ పాలన చేసి ఇప్పుడు నీతులా ?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పదేళ్లుగా తెలంగాణలో నిరంకుశ పాలన నడిచిందని.. కేసీఆర్ ఇనుప కంచలు వేసి ప్రగతి భవన్ రానీయకుండా చేశారని తెలంగాణ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి అన్నారు. బుల్డోజర్లు పెట్టి రేవంత్ రెడ్డి ఇనుపకంచెలు తొలగించారని తెలిపారు. కృత్రిమ ఉద్యమాలను మాజీ సీఎం కేసీఆర్ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. 30 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రధాన ప్రాధాన్యతగా ప్రభుత్వం ముందుకెళ్తుందని వివరించారు. గత ప్రభుత్వం ఖజానా పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఎంతో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. దీన్ని ఆలోచించాలని అన్నారు.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

## సచివాయంలోకి చొచ్చుకుని పోయే యత్నం

## రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్

## అరెస్టులను ఖండించిన కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగులు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గ పూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల ధృక్పథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్బంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండించారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు. నిరుద్యోగ డిమాండ్లను పరిశీలించకుండా ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే తప్పకుండా బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# ఏఐసీసీ డైరెక్షన్ మేరకే చేరికలు

## ఫిరాయింపులకు వ్యతిరేకమైనా అనివార్యం

## దళితులకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ కుట్రలు

## మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత మధుయాష్కీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏఐసీసీ డైరెక్షన్ మేరకే చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీగౌడ్ అన్నారు. పార్టీ ఫిరాయింపులకు పార్టీ వ్యతిరేకమైనా తెలంగాణలో అనివార్య మైందని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వస్తాం అనుకున్నామని చెప్పారు. మంత్రి పదవులు ఇస్తామని ఎవరికీ చెప్పలేదని అన్నారు. కాంగ్రెస్ గెలిచిన మూడు రోజులకే సర్కార్ కూలిపోతుందని బీఆర్ఎస్ నేతలు అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ అహంకారంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని అన్నారు. అంబేద్కర్ పేరుమీదున్న ప్రాణహిత చేవెళ్లను కాదని కాళేశ్వరం కట్టారని చెప్పారు. దళిత నేత భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు ఆ హోదా పోయేలా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మధుయాష్కీ మీడియాతో మాట్లాడుతూ.. దళితులకు వ్యతిరేకంగా మోదీ, కేసీఆర్ పనిచేశారని ధ్వజమెత్తారు.తాము ఎమ్మెల్యేలను పైసలిచ్చి కొనుకోవడం లేదని స్పష్టం చేశారు. వేరే పార్టీలో గెలిచిన వారికి బీజేపీ ఇతర రాష్ట్రాల్లో మంత్రి పదవులు ఇస్తుందని చెప్పారు. పీసీసీ చీఫ్ ఎంపికపై ఢిల్లీలో అసలు చర్చ జరగలేదు. మంత్రి వర్గ విస్తరణపై జరిగింది. ఎవరెవరికి మంత్రి పదవులివ్వాలి. ఏ శాఖలు ఇవ్వాలనేదానిపై చర్చ జరిగింది. అదేరోజు పీసీసీపై ఐదు నిమిషాలు చర్చించి పక్కకు పెట్టారు. కొందరు మంత్రులు కూడా తమకు సరైన శాఖలు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. మంత్రులపై సమన్వయం చేసే దానిపై చర్చ జరిగింది. కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పాత్ర ఏమి లేదు. కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులు కేసుల నుంచి తప్పించాలని కోరుతున్నారు. దానికి ప్రతిఫలంగా రూ.100 కోట్లు ఇస్తామని తిరుగుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దల చుట్టూ అవినీతి అధికారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. కేసీఆర్ తప్పు చేయకపోతే కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లారని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో 50 ఏళ్లకు పైగా ఉన్నాను. నేను ఏ పార్టీ మారలేదు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. ఎమ్మెల్సీ కవిత విడుదలపైనే బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. కవిత విడుదల కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను మెర్జ్ చేయాలని కేసీఆర్, కేటీఆర్ చూస్తున్నారు. దానిపై ఢిల్లీలో మంతనాలు చేస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రేమ ఒలకపోయాడానికి అదే కారణం. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై కేంద్ర బీజేపీ ఒకే చెబుతున్నా, స్టేట్ బీజేపీ నేతలు వద్దంటున్నారు. అవసరమైతే కొందరు బీఆర్ఎస్ నేతలను పార్టీలో చేర్చుకోవాలని జాతీయ బీజేపీ నాయకులు అంటున్నారు' అని మధుయాష్కీ తెలిపారు. కేసీఆర్ మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదు. గతంలో హోం మంత్రి మహమ్మద్ అలీ ప్రగతిభవన్‌కు పోతే హోం గార్డుతో వెనక్కి పంపించారు. ప్రజలు విసిగి వేసారిపోయి కాంగ్రెస్ పార్టీకు అధికారం ఇచ్చారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ సీఎం అయితే కేసీఆర్ ఓర్వడం లేదు. రేవంత్‌పై అసూయతో కుట్ర చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్, నేను చాలా కష్టపడ్డాం. నేను నేరుగా అమెరికా నుండి వచ్చి ఎన్నికల్లో పోటీ చేయలేదు. నేను విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్నాను' అని మధుయాష్కి పేర్కొన్నారు.

# రసాభాసగా చెక్కుల పంపిణీ కార్యక్రమం

## ప్రోటోకాల్ పాటించలేందటూ ఎమ్మెల్యే సబిత నిరసన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ప్రొటోకాల్ ఉల్లంఘించి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకునితో చెక్కులు పంపిణీ చేయించడంపై మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వేదిక కింద కూర్చొని సబితా ఇంద్రారెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి చేపట్టే ఏ కార్యక్రమమైనా పార్టీ పరంగా చేస్తాం.. ఓడిపోయిన వ్యక్తుల చేతనే కార్యక్రమాలను నిర్వహిస్తామని ఒక చట్టం తీసుకొస్తే తమకేమీ ఇబ్బంది లేదని తెలిపారు. గెలిచిన వ్యక్తులు అంటే గౌరవం లేకుండా రాజకీయ ఏజెండాగానే పాలన నడిపిస్తున్నారని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రంలో అత్యాచారాలు, దోపిడీలు చేస్తుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన కొనసాగిస్తుందని ఆమె విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనపడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించే సంస్కృతిని ఈ ప్రభుత్వం మర్చిపోతుందని, స్పీకర్ ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# స్థానిక ఎన్నికలపై సిఎం రేవంత్ దృష్టి

## బిసి రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

## సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకంపై మంత్రివర్గ ఉపసంఘం అధికారులతో కర్యశాల నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండ కలెక్టరేట్ లోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సోమవారం రైతు భరోసా పథకం విధి విధానాలపై నిర్వహిస్తున్నఉమ్మడి వరంగల్ జిల్లా కార్యశాల (వర్క్ షాప్) లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్,ఎం ఎల్ సి బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు నాయిని





రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవురి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశశ్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మురళి నాయక్, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగారైతు భరోసా విధివిధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

# మండి బజార్‌లో అమ్మ మాట అంగన్వాడీ బాటను ప్రారంబించిన కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రెండున్నర సంవత్సరాలు దాటి ఉన్న పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించడం ద్వారా పౌష్టికాహారం పొందేందుకు అవకాశం ఉందని 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ అన్నారు. ఈ సందర్భంగా మండి బజార్ లోని వాడవాడల్లో రెండున్నర సంవత్సరాల వయస్సు పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించినట్లయితే ఫీజుల బాధ తప్పుతుందని అలాగే పౌష్టికాహారంతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తారని ఈ సందర్భంగా రెండున్నర సంవత్సరాలు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ అవగాహన కల్పించిన కార్పొరేటర్, ఐసీడిఎస్ సిబ్బంది. అంగనన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అమలు చేస్తుండడంతో బడిబాటను మరోసారి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల అంగన్ వాడీ బడిబాటలో భాగంగా పలువురు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో చేరారు. మిగిలిన వారిని కూడా చేర్పించేందుకు సోమవారం నుంచి జిల్లాలో అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం చేపట్టి, ఈనెల 20 వరకు నిర్వహించనున్నారనీ తెలిపారు. కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ,గ్రూప్ 3 పరీక్షలు వాయిదా వేయాలి..పుల్లెంల శ్రీకర్




**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2,గ్రూప్ 3 పరీక్షలు వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిరుద్యోగులు చేస్తున్న నిరసనకు వెళ్ళకుండా అక్రమ అరెస్టు చేసి మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్లో బంధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి 5 వరకు డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నది.ఆ వెంటనే ఆగష్టు 7,8 తేదీల్లో గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షలు తేదీలు ప్రకటించారు.రెండు పరీక్షలు వెంట వెంటనే వస్తే ప్రిపేర్ ఎలా అవుతారని ప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి గ్రూప్స్ పరీక్షలను కొన్ని రోజులు వాయిదా వేయాలని మరియు గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ధర్నాకు వెళ్ళకుండా ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.అరెస్టయిన వారిలో డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ,బీసి సంఘం జిల్లా నాయకులు తండు లింగయ్య,ఊరిబిండి శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండండి

## అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



జిల్లా లోమోస్తారు నుండి భారీ వర్షాలు ఉన్నందున ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వికారాబాద్ జిల్లాను ఆరంజ్ అలర్ట్ గా ప్రకటించడం వల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు వల్ల రోడ్డు కొట్టుకుపోవడం, ఉద్యాన పంటలు నష్టం, మరియు ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలు అత్యవసర సహాయం కొరకు విపత్తు ల నిర్వహణ సంస్థ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఏకం యూ.ఎస్.ఏ. వారు నోట్ బుక్స్ అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు నోటుబుక్స్ అందించిన ఏకం యు. ఎస్. ఏ. వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామెర గ్రామ మాజీ సర్పంచ్ దామెర యాదగిరి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బలుసుల నాగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద రాజశేఖర్, ఉపాధ్యాయులు బత్తుల యాదయ్య , వెంకటరమణ, జ్యోతి, గురిజ మహేష్ ,శిరీష, బుడిగపాక రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలను సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు







## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ విధ్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై మామూనూర్ పోలీసుల అధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో విధ్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికా వద్దని. ఎన్నో అశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదం డ్రులు ఎలాంటి వేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేసంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, మామూనూర్ ఎసిపి తిరుపతి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి , ఇన్స్‌స్పెక్టర్ రవి, ఏనుమాముల ఇన్స్‌స్పెక్టర్ పులిరమేష్, వాగ్దేవి కళాశాల ప్రిన్స్‌పాల్స్ డా. ప్రకాశ్, డా.సయ్యద్ ముస్తాక్ ఆహ్మాదం వైస్ ప్రిన్స్‌పాల్ డా.తిరుపతి, ఎస్.ఐ శ్రీకాంత్, సంగెం ఎస్.ఐ సురేష్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గోన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ట్రాక్టర్ మెకానిక్‌లు.

## గుండెపోటుతో మృతిచెందిన తోటి మెకానిక్ కందాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

అనునిత్యం మాతో కలసి పనిచేసి మానుండి అకస్మాత్తుగా దూరం కావడం చాలా బాధాకరం సూర్యాపేట పట్టణంలోని శ్రీ గాయత్రి ట్రాక్టర్ మెకానిక్ షెడ్డు కు చెం దిన కందాల శ్రీనివాస్ రెడ్డి(34) మరణం మాకు తీరనిలోటని సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఆదిత్య గ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గుండెపోటుతో మృతిచెందిన కందాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. మెకానిక్ లంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలువునిచ్చారు. అసోసియేషన్లో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు తోటి మెకానికులు తోచినంత సహాయం చేసి ఆర్థికంగా బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్నారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు అక్బర్,ప్రదాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్,గౌరవ సలహాదారులు రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, యూసుఫ్ ఖాన్, బంధనాదం రాజు కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి.

**మండల, మున్సిపల్ స్థాయిలలో ప్రజావాణి తప్పక నిర్వహించాలి.**

**పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లతతో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల తో పాటు మున్సిపాలిటీల లో ప్రజాసమస్యలపై ప్రజావాణి కార్యక్రమం తప్పక నిర్వహించాలని అలాగే అధికారులు



తప్పక పాల్గొనాలని ఆదేశించారు. జిల్లాలో ని. జి.పి లు, మున్సిపాలిటీలలో ఎప్పడికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రతి కార్యాలయ పరిధిలో బయో మెట్రిక్ విధానం అమలు చేయాలని, ఉద్యోగులు, సిబ్బంది సమయాపాలన పాటించాలని అలాగే మూమెంట్ రిజిస్టర్, సెలవుల రిజిస్టర్ తప్పక నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయి ప్రజావాణిలో ఎక్కువగా భూములపై ఎక్కువ దరఖాస్తులు వస్తున్నందున అట్టి దరఖాస్తులను ఆయా మండల తహశీల్దార్లకు సత్వర చర్యలకై పంపించడం జరుగుతుందని అట్టి దరఖాస్తులు వెంటనే పరిష్కారించాలని, కానీ పక్షంలో దరఖాస్తు దారునికి తెలపాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 39 దరఖాస్తులు, డి.ఆర్.డి.ఓ 17, డి డబ్ల్యు ఓ 7, ఇతర శాఖలకు సంబంధించి 16, మొత్తం దరఖాస్తులు 79 అందాయని సంబంధిత శాఖల వారీగా తదుపరి చర్యలకై పంపించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సి.పి.ఓ కిషన్,డి.ఈ. ఓ అశోక్, డి డబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వర్క్‌షాప్ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులను అనుమతించక పొవడం సిగ్గు చేటు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కార్యక్రమానికి వెళ్తున్న రైతు సంఘం నాయకులను పోలీసులు అడ్డుకోవడం





సిగ్గుచేటని అఖిలభారత రైతు సమఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి అన్నరు. ఈ కార్యక్రమంలో భారత రైతు కూలి సంఘం నాయకులు రాచర్ల బాలరాజు అఖిలభారత రైతు సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, జిల్లా నాయకులు దామర కొండ రమేష్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మొగిలి శ్రీనివాసరావు రాజు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పేదలను సమాధి చేస్తున్న అవయవ వ్యాపారం

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ అవయవ వ్యాపారం ధనవంతుల జీవన ప్రమాణాలను పెంచుతుండగా మధ్యవర్తులకు లాభాల పంటను పండిస్తున్నది. అదే సమయంలో పేదలను మాత్రం 'సమాధి' చేస్తున్నది. ఇటీవల ఢిల్లీ, విజయవాడలో వెలుగు చూసిన ఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారానూ ఈ ఆర్గాన్ రాకెట్ యథేచ్ఛగా కొనసాగుతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది.ఇండియాలో విదేశీయుల అవయవ మార్పిడి హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ రాకెట్‌ను ఇటీవల ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఒక డాక్టర్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. ఇందులో దాతలు, గ్రహీతలతోపాటు కీలక సూత్రధారి బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. 2019 నుంచి ఈ ఆర్గాన్ రాకెట్ కొనసాగుతున్నదని నిర్ధారించారు. ఒక్కొక్కరి నుంచి రూ. 25 నుంచి రూ. 30 లక్షలు వసూలు చేస్తున్నారని భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ రాకెట్ ఢిల్లీలోని ఒక మహిళా డాక్టర్ సహాయంతో నోయిడా లోని ఆస్పత్రిలో 15 నుండి 16 కిడ్నీలు మార్పిడి చేసినట్లు గుర్తించారు. ఉద్యోగాల పేరుతో ఇక్కడికి తీసుకొచ్చి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, బంధువుల పేరుతో ప్రవేశపెట్టి కిడ్నీ మార్పిళు చేస్తున్నట్లు నిర్ధారించారు.



### భారతీయులను విదేశాలకు తీసుకెళ్లి

ఇండియాలో వెలుగుచూసిన పలు ఆర్గాన్స్ రాకెట్లలో అంతర్జాతీయంగా వ్యాపారం కొనసాగుతున్నట్లు తేలింది. 2024 మే లో వెలుగు చూసిన హైదరాబాద్ వయా కొచ్చి టు ఇరాన్ కేంద్రంగా నడిచిన ఓ కిడ్నీ రాకెట్ గతంలో భారతదేశంలో సంచలనం సష్టించింది. ఓ యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కిడ్నీ రాకెట్ ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ముఠా పేద యువకులను లక్ష్యంగా చేసుకుని ఒక్కో కిడ్నీకి రూ.20 లక్షలు ఇస్తామని ఆశ చూపించి ఇరాన్‌కు తీసుకెళు న్నట్లు గుర్తించారు. అక్కడ కిడ్నీలు తీసుకుని తిరిగి ఇండియాకు తీసుకొస్తున్నట్లు నిర్ధారించారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40 మంది యువకులను ఇలా ఇరాన్‌కు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు గుర్తించారు. శ్రీలంక, ఈజిప్ట్, టర్కీలకు సైతం తీసుకెళ్లి కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు కొన్ని కేసుల్లో నిర్ధారించారు.

### పేదరికాన్ని ఆసరాగా చేసుకొని

పేదల ఆర్థిక అవసరాలే అవయవాల అక్రమ వ్యాపారానికి పెట్టుబడిగా మారుతున్నాయి. గుంటూరుకు చెందిన ఆటో డ్రైవర్ ఆర్థిక పరిస్థితి, అతడి అప్పులను ఆసరాగా చేసుకొని కిడ్నీ తీసుకున్న ఘటన ఇటీవల విజయవాడలో కలకలం రేపింది. అయితే రూ. 30 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని రూ. 1.10 లక్షలు మాత్రమే చెల్లించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఏ.పి ప్రభుత్వం సీరియస్ అయి విచారణకు ఆదేశించింది. గతంలో విశాఖపట్నంలో కూడా ఇలాంటి ఘటనలు వెలుగు చూశాయి. విశాఖపట్నంలో చట్టవిరుద్ధంగా 10 శాతం మేర కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయని గతంలో నగర పోలీసు కమిషనర్ కూడా చెప్పడం గమనార్హం.

### సోషల్ మీడియా ద్వారా

సోషల్ మీడియా ద్వారానూ అక్రమ అవయవ వ్యాపారం కొనసాగుతున్నట్లు అర్థమవుతున్నది. ఇటీవల విజయవాడలో వెలుగు చూసిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారం కూడా సోషల్ మీడియా పరిచయాల ద్వారానే జరిగినట్లు తెలుస్తున్నది. గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబుకు సోషల్ మీడియా ద్వారా పరిచయమైన బాషా కిడ్నీ అమ్మి డబ్బులు సంపాదించుకోవచ్చని సలహా ఇవ్వడంతోనే మధుబాబు దానికి ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు మానవ అవయవాలను విక్రయించేందుకు ఓ ప్రముఖ ఆస్పత్రి వెబ్‌సైట్‌ను పోలి ఉన్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు 2023లో గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు ఆఫ్రికన్ పౌరులతో సహా ఐదుగురిని చెన్నై పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు. ఓ ముఠా ఈ నకిలీ వెబ్‌సైట్‌ను నడుపుతున్నట్లు కేసు దర్యాప్తులో తేలింది. ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి మానవ అవయవాలను మార్పిడి చేయడానికి ఈ ముఠా రూ. 5 కోట్ల వరకు ధర చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. అవయవదానం పేరుతో ఫేస్ బుక్ అడ్డాగా దందా సాగిస్తున్న గ్యాంగ్‌ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.

### కిడ్నీలకు ఫుల్ డిమాండ్

అవయవాల మార్పిడిలో కిడ్నీలకు ఫుల్ డిమాండ్ ఉంటున్నది. 'జీవన్ దాన్' వెబ్‌సైట్లలో వంద మంది అవయవ దానం కోసం ఎదురు చూస్తుంటే వాటిలో కిడ్నీల కోసం ఎదురు చూస్తున్నవారే 70 మంది వరకు ఉంటారు. కిడ్నీ మార్పిడి అవసరమైన వాళ్లు దేశంలో ఏటా సుమారు 1.5 లక్షల నుంచి 2 లక్షల మంది వరకు పెరుగుతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల నుంచి 9 లక్షల మంది వరకు కిడ్నీ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు.

### కఠిన శిక్షలున్నా

ఎవరికైనా బ్రెయిన్ డెడ్ అయితే వారి బంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు. అలాగే రక్త సంబంధీకులు వారి కుటుంబ సభ్యులకు అవయవ దానం చేయవచ్చు. రెండు కిడ్నీలు, రెండు కళ్లు, రెండు ఊపిరితిత్తులు, కాలేయం, గుండె ఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు.

# రాజా ఇన్ ఫ్రాకు మరో ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు



## హాల్ ఆఫ్ ఫేమ్ 2024 అవార్డు సొంతం



**తార్నాక, అక్షిత ప్రతినిధి :**

రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ కుమరో ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు దక్కింది. హాల్ ఆఫ్ ఫేమ్ 2024 అవార్డును రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ కైవసం చేసుకుంది. ఇన్వెస్టర్లు, కస్టమర్ల ప్రయోజనాలే లక్ష్యంగా బెస్ట్ సర్వీస్ ఇవ్వడంలో రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ సఫలీకృతమైంది. అందును పురస్కరించుకొని ద రూపీ కంపెనీ ఆధ్వర్యంలో యూసఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్ఎస్ రాజు మాట్లాడుతూ ఇన్వెస్టర్లు, కస్టమర్లకు నీతి...








నిజాయితీగా పారదర్శ కమైన సేవలందిస్తున్నందులకు రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ కు అవార్డు దక్కడ ం సంతోషంగా ఉందని అన్నారు. కస్టమర్ సర్వీసే మా ముఖ్య ఉద్దేశమని ఎస్ఎస్ రాజు తెలిపారు. ఈ అవార్డును సొంతం చేసుకున్న ఆయన ఇదంతా కూడా కస్టమర్ల సపోర్ట్ తోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో దా రూపీ కంపెనీ చైర్మన్ గణేష్ అట్లూరి, డాక్టర్ అశ్విన్ అమరేశ్వర్, డాక్టర్ మార్కండేయులు, డాక్టర్ ఐశ్వర్య పాతపాటి, మిస్ సర్జరీ రెసిడెంట్, మిస్ గ్లోబ్ ఇండియా 2023 అంబాసిడర్ ఆఫ్ వరల్డ్ ఎక్స్పోర్ట్ 2030 భూసన్ సౌత్ కొరియా, ప్రవీణ్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్ లెంక పద్మభూషణ్ అవార్డు గ్రహీత, వెటర్న్ డాక్టర్ బికె మిశ్రా ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్, అక్షిత గ్రూప్ ఆఫ్ న్యూస్ పేపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాస్ యం.రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ హెచ్ఓడి రజిని, స్నేహ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# ఉట్టిపడిన ఆధ్యాత్మికత





## ఇస్కాన్ లో జగన్నాథ రథయాత్ర

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆధ్యాత్మికత ఉట్టిపడింది. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్ (ఇస్కాన్), హైటెక్ సిటీ సిటీలో ఆదివారం శ్రీ జగన్నాథ రథయాత్రను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్ హెూమియోపతి అధినేత, సినీ నిర్మాత డాక్టర్ రవికిరణ్ యాదవ్ విచ్చేసి రథయాత్రను ప్రారంభించారు. యాత్ర మధ్యాహ్నం 5.30 గంటలకు సైబర్ వ్యాలీ నుండి ప్రారంభమై కొండాపూర్ చౌరస్తా మీదుగా హైటెక్ సిటీ వరకు రథయాత్ర సాగింది సాయంత్రం 8:30 గంటలకు ముగిసింది. ఇస్కాన్ మియాపూర్ అధ్యక్షుడు శ్రీ రామ్ దాస్, ఇస్కాన్ కమ్యూనికేషన్ డైరెక్టర్ యుధిష్టర్గోవింద్ దాసు, ఇస్కాన్ హైటెక్ సిటీ ఇంచార్జ్ శిరోద్ దాసు, ఇస్కాన్ సభ్యులు విష్ణువర్ధన్ యాదవ్, కాలనీవాసులు,పుర ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు ఊరేగింపు అనంతరం ఆలయ మైదానంలో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు, మహా-ఆరతి నిర్వహించారు మొత్తం మార్గంలో వేలకొలది మంది భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## రోహిత్ శర్మను కెప్టెన్ చేసిందే నేను.. గంగూలీ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలవడంతో దేశమంతా సంబరాలు చేసుకున్నారని, రోహిత్ శర్మను కెప్టెన్ గా చేసిన తనను మాత్రం అందరూ మర్చిపోయారని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అన్నాడు. రోహిత్ ను కెప్టెన్ గా నియమించినప్పుడు తనను చాలా మంది విమర్శించారని, అతని సారథ్యంలో టీమిండియా ప్రపంచకప్ గెలిస్తే మాత్రం ఎవరూ తనను గుర్తించడం లేదని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2021లో టీమిండియా ఘోర పరాజయం అనంతరం పొట్టి ఫార్మాట్ సారథ్యానికి విరాట్ కోహ్లి గుడ్ బై చెప్పగా... వన్డే ఫార్మాట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా అతన్ని బీసీసీఐ తప్పించింది. అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగింది. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని విరాట్ కోహ్లి మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీపై మండిపడ్డాడు. విరాట్ కోహ్లిని ఒప్పించే ఈ నిర్ణయం తీసుకున్నానని సౌరవ్ గంగూలీ మీడియాకు చెప్పారు. ఐతే.. విరాట్ కోహ్లి అసలు విషయాన్ని బయటపెట్టాడు. ఉద్దేశ పూర్వకంగానే విరాట్ కోహ్లిని సారథ్య బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం అప్పట్లో జోరుగా సాగింది. ఈ వ్యవహారంతో ఇప్పటి వరకు సౌరవ్ గంగూలీ, కోహ్లి మధ్య మాటలు లేవు. ఐతే.. తాజాగా రోహిత్ శర్మను కెప్టెన్ చేసింది తానేనని గంగూలీ చెప్పడం వైరల్ అవుతోంది. అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీపై మండిపడ్డాడు.





## భారాసాను వీడిన మరో ఎమ్మెల్యే

### కాంగ్రెస్‌లో చేరిన గూడెం మహిపాల్ రెడ్డి

### కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారాసకు మరో షాక్ తగిలింది. మరో ఎమ్మెల్యే పార్టీని వీడారు. ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. ఆయనతోపాటు జహీరాబాద్ భారాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కూడా హస్తం గూటికి చేరారు. మహిపాల్‌రెడ్డి 2014 నుంచి వరుసగా మూడుసార్లు భారాస నుంచి గెలుపొందారు. ఇప్పటికే భారాస నుంచి కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, సంజయ్, కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి పలువురు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

## అమ్మ మాట .. అంగన్వాడీ బాట



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



మండల పరిధిలోని దుబ్బాక గ్రామ పంచాయతీలో 'అమ్మ మాట %-% అంగన్వాడీ బాట' కార్యక్రమం స్థానిక ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలమణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాదూరి జ్యోతి, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలిత,ఎం పల్లవి,అంగన్వాడీ కార్యకర్తలు హేమలత,సరళ, ఆయమ్మలు లింగమ్మ, అలివేలు చిన్న పిల్లల తల్లులు, గర్భిణీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ

### అందరి అభిప్రాయాలు తీసుకునే నిర్ణయం

### ప్రతిపైసా ప్రజాశ్రేయస్సు కోసమే కర్చు

### రైతుభరోసా అభిప్రాయ సేకరణలో భట్టి

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

:రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చ పెడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆగస్టు నాటికి రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించేందుకు సీఎం యత్నిస్తున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, కొండా సురేఖ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రైతు భరోసాపై రైతులందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. వరంగల్ నుంచే రాహుల్ గాంధీ రైతు భరోసా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతీ హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రైతు భరోసాపై ప్రతి ఒక్కరి సూచనలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఇచ్చిన హామీలపై మాట తప్పబోమన్నారు. నిరుద్యోగులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రైతులన్ని నిండా ముంచిందననారు. గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్యే నిర్ణయాలు తీసుకుందన్నారు. నిరుద్యోగుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. అర్హులకే రైతు రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఓపెన్ మైండ్ గా ఉంటుందని.. గత ప్రభుత్వం అనర్హులకు రైతు బంధు ఇచ్చిందననారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు న్యాయం జరగలేదన్నారు. ఇకపోతే ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా పథకం అవగాహన సదస్సుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక మైన హామీలను నెరవేర్చిందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం కాబట్టి.. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామన్నారు. అడ్డగోలుగా వాటిని దుర్వినియోగం చేయమని తెలిపారు. రైతు భరోసా సదస్సుకు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ.. 12 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఎంపీ రైతు సంఘ నాయకులు హాజరయ్యారు. రైతు భరోసా విధివిధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించారు. రైతుబంధులో తప్పులు జరిగాయని మంత్రి సీతక్క అన్నారు. నిజానికి వ్యవసాయం చేసిన రైతులకు కాకుండా పట్టాలు ఉన్న వారికి మాత్రమే రైతు బందు గతంలో ఇచ్చారన్నారు. పట్ట బందు గానే మారిందన్నారు. 40 ఏళ్ల క్రితం భూములు అమ్ముకొని పేరు మారకపోవడంతో సాగు చేసే రైతులకు పెట్టుబడి రాలేదన్నారు. ఈ లాంటి సదస్సులో గతంలో జరిగిన లోపాలను సరిచేసి నిజమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సు మంచి వచ్చే సూచనతో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మరోవైపు మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. రైతు బంధు పథకం లో భూ స్వాముల లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వం హయం లో భూ స్వాముల కు లక్షల రూపాయలు పొందారన్నారు. నిజమైన రైతులకు ఆడాల్సిన పెట్టుబడి సహాయం ఆడలేదన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు సబ్సిడీలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగిందన్నారు. పశువులకు కూడా ఇన్స్యూరెన్స్ చేయించాలన్నారు. పశువులు చనిపోతే రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు.

# బిఎస్ఎన్ఎల్ చేతికి ఎంటిఎన్ఎల్ కార్యకలాపాలు..!

## ఇరు సంస్థల విలీనంపై వెనుకడుగు

**న్యూఢిల్లీ :**

ప్రభుత్వ రంగ టెల్కోలు బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్‌ల విలీన ప్రతిపాదనపై కేంద్రం వెనక్కి తగ్గిందని సమాచారం. ఎంటిఎన్ఎల్‌కు ఉన్న భారీ అప్పులే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా.. ప్రస్తుతానికి విలీన అంశాన్ని పక్కనపెట్టి ఎంటిఎన్ఎల్ కార్యకలాపాలను బిఎస్ఎన్ఎల్‌కు అప్పగించే అంశాన్ని ప్రభుత్వం కీలకంగా పరిశీలిస్తోందని వెల్లడించాయి. ఈ ప్రతిపాదనను తొలుత సెక్రటరీల కమిటీ ముందు ఉంచి ఆ తర్వాత కేబినెట్ ఆమోదానికి పంపించనున్నారు. అయితే దీనికి ఒక నెల రోజుల సమయం పట్టచ్చని సమాచారం. అప్పుల్లో ఉన్న ఎంటిఎన్ఎల్‌ను బిఎస్ఎన్ఎల్‌లో విలీనం చేయడం ఎంతమాత్రం సరైందని కాదని కేంద్రం భావిస్తోంది. ఎంటిఎన్ఎల్ ప్రస్తుతం ఢిల్లీ, ముంబయి నగరాల్లో మాత్రమే కార్యకలాపాలు కలిగి ఉంది.

ఈ రెండు నగరాలు మినహా దేశమంతటా బిఎస్ఎన్ఎల్ సేవలు అందిస్తుంది. ఈ ఏడాది జులై 20కి బాండ్ హోల్డర్లకు చెల్లించాల్సిన వడ్డీ చెల్లింపులకూ నిధుల కొరతను ఎదుర్కొంటుంది. 2023 ముగింపు నాటికి 46 లక్షల మంది వినియోగదారులుండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 41 లక్షలకు తగ్గింది. 2024 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎంటిఎన్ఎల్ రూ.3,303 కోట్ల నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం ఏడాది రూ.2,911 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ రూ.862 కోట్లుగా ఉండగా.. 2023-24లో నష్టాలు 15 శాతం తగ్గి రూ.728 కోట్లుగా నమోదయ్యాయి. 2024 మార్చి ముగింపు నాటికి ఎంటిఎన్ఎల్ రూ.25,795 కోట్లుగా ఉన్నాయి.

## రాబర్ట్ రవికి బిఎస్ఎన్ఎల్ బాధ్యతలు..!

బిఎస్ఎన్ఎల్ ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పికె పుర్వర్ పదవీ కాలం పెంపునకు డిపార్టుమెంట్ ఆఫ్ టెలికం (డిఒటి) శాఖ నిరాకరించింది. డిఒటి సీనియర్ టెలికం ఆఫీసర్ డిడిజి రాబర్ట్ జె రవికి అదనపు బాధ్యతలు అప్పగించనున్నారని సమాచారం. పుర్వర్ 2019లో సిఎండి బాధ్యతలను స్వీకరించారు. పదవీకాలం కోసం ఆయన పెట్టుకున్న దరఖాస్తును డిఒటి పక్కన పెట్టిందని తెలుస్తోంది. టెలికం సర్వీసు ఆఫీసర్‌గా రవికి 34 ఏళ్ల విశేష అనుభవం ఉంది. డిఒటి డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా పని చేశారు. బిఎస్ఎన్ఎల్‌లోనూ ఆరేళ్ల పాటు ఆడిషనల్ జనరల్ మేనేజర్‌గా పని చేసిన అనుభవం ఉంది.

## బిఎస్ఎన్ఎల్ రూ.107 చౌక ప్లాన్

ప్రయివేటు టెల్కోలు ఇటీవల భారీగా టారీఫ్‌లను పెంచిన వేళ బిఎస్ఎన్ఎల్ మాత్రం తన వినియోగదారులపై భారం మోపకుండా చౌక ప్లాన్లను ఆఫర్ చేస్తోంది. 35 రోజుల గడువుతో రూ.107కే రీచార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ కింద 200 నిమిషాలు ఏ నెట్‌వర్క్‌కైనా మాట్లాడుకోవడానికి వీలుంది. అదే విధంగా 3జిబి ఉచిత డాటాను అందిస్తుంది. ఇటీవల ప్రయివేటు టెల్కోలు రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తమ టారీఫ్‌లను 25 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. కాగా.. జియో 28 రోజుల కాలపరిమితి ప్లాన్‌కు కనీసం టారీఫ్‌ను రూ.189గా నిర్ణయించింది. ఇందులో అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, 2బిజి డాటాను అందిస్తుంది. ఎయిర్‌టెల్ బేసిక్ ప్లాన్ రూ.199 ప్రీపెయిడ్ రీచార్జి ప్లాన్ 28 రోజుల గడువుతో ఉంది. వొడాఫోన్ ఐడియా 28 రోజుల కాలపరిమితితో రూ.199 ప్రీపెయిడ్ రీచార్జి ప్లాన్‌ను అందిస్తుంది. వీటితో పోల్చితే బిఎస్ఎన్ఎల్ చౌక ప్లాన్‌గా వినియోగదారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన నగరాల్లో 4జి సేవలు అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ ఆగస్ట్ చివరి నాటికి దేశ వ్యాప్తంగా విస్తరించాలని నిర్దేశించుకుంది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## మార్కెట్ల నూతన రికార్డ్

### సెన్సెక్స్ 80,500కు చేరిక

**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన రికార్డ్‌లను చేరాయి. శుక్రవారం సెషన్‌లో ఐటి స్టాక్స్ భారీగా పెరగడంతో ఓ దశలో సెన్సెక్స్ 1000 పాయింట్లు పైగా లాభపడి 80,893కు చేరింది. ఇంట్రాడేలో నిఫ్టీ 500 పాయింట్ల పైగా లాభంతో 24,592 వద్ద నమోదయ్యింది. టిసిఎస్ షేర్లు 7 శాతం పైగా పెరగడంతో పాటు ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్స్‌కు డిమాండ్ నెలకొంది. ఈ నేపథ్యంలోనే తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 622 పాయింట్లు పెరిగి 80,519 వద్ద ముగిసింది. నిఫ్టీ 196 పాయింట్లు లాభపడి 24,502 వద్ద నమోదయ్యింది. బిఎస్ఇలో మిడ్ క్యాప్ సూచీ 0.22 శాతం తగ్గగా.. స్మాల్ క్యాప్ 0.13 శాతం పెరిగింది. సెన్సెక్స్‌లో టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, టైటాన్ షేర్లు అధికంగా నష్టపోయాయి.



## గోల్డెన్ జూబ్లీ వేడుకలకుమంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను ఆహ్వానించిన లారీ అసోసియేషన్ నాయకులు





**కోదాడ అక్షిత ప్రతినిధి**

ది కోదాడ లారీ అసోసియేషన్ ను స్థాపించి 50 వసంతాలు అవుతున్న సందర్భంగా ఆగస్టు 5న కోదాడలో ఘనంగా జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలంటూ మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ది కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు హైదరాబాదులోని వారి నివాసంలో అధ్యక్షులు కనగల. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు ఆహ్వానించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన కోదాడ లారీ అసోసియేషన్ వేడుకలకు ఆల్ ఇండియా, సౌత్ ఇండియా నాయకులు, ముఖ్యంగా ఏపీ, తెలంగాణ నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే తప్పనిసరిగా వేడుకలకు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి. వెంకటనారాయణ, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్, ది కోదాడ లారీ అసోసియేషన్ మాజి అధ్యక్షులు రామినేని. శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగల. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, కోశాధికారి యలమందల. నరసయ్య, జిల్లా సలహాదారులు విలాసకవి. నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి డీ.పోచంపల్లి 6వ వార్డులో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహాయ సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ బొంగునూరి రమాదేవి తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.అనంతరం వారు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న డి.పోచంపల్లి బీఆర్ఎస్ నాయకులు వేణు గౌడ్ మాతృమూర్తిని వారి నివాసమునకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య యోగాక్షేమ విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నాయకులు వెను గౌడ్, దుండిగల్ మున్సిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొక్కండ శ్రీధర్ రాజు గణేష్, మహేష్, మల్లేష్, క్రిష్ణ, శివ సందీప్ యాదవ్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అక్షరాలు దిద్దుస్తున్న బిఎల్ఆర్

### అంగన్వాడి కేంద్రం పరిశీలన

**వేములపల్లి, అక్షిత న్యూస్:**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తులలక్ష్మారెడ్డిసందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు గర్భిణీ మహిళలకు అందిస్తున్న పౌష్టిక ఆహారంసక్రమంగాఅందజేయాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారికి అక్షరాలు నేర్పించే మొదటి గురువులు అంగన్వాడీ టీచర్లు కాబట్టి వారికి బడివాతావరణ అలవాటు అయ్యేలా చూసుకోవాలన్నారు.



# ప్రజావాణిలో 9 ఫిర్యాదులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 9 ఫిర్యాదులు వచ్చాయని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. అందులో మండల పరిషత్ కు 2, తహసిల్దారుకు 6, విద్యుత శాఖకు ఒకటి వచ్చినవి. సంబంధిత శాఖ అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. సంబంధితులకు సమాచారం తొందరగా అందజేయాలన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులకు వన మహోత్సవం కార్యక్రమంలో ప్రధాన రహదారులకు అంతర్గత రహదారులకు ఇరువైపులా వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్ చుట్టూ మొక్కలు నాటించాలని, వర్షాకాలం సందర్భంగా అన్ని గ్రామాలలో



రోడ్లు, మురుగు కాల్వలు ప్రతినిత్యం పరిశుభ్రం చేయాలని దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని ఖాళీ ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. పైపులైన్ల ద్వారా సురక్షిత నీరు అందించాలని తెలిపాలన్నారు.



కార్యక్రమంలో ఆలగడప పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్, ఎంఎఓ గుర్రం సరిత, పాశువైద్యాధికారి డాక్టర్ రమాదేవి, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, పిఆర్ ఏఈ ఆదినారాయణ, సెర్ప్ ఎపిఎం కృష్ణమూర్తి, విద్యుత్ ఏ ఈ కిషన్ లాల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, అక్షిత న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలను పంపిణీ ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తోపాటు పాఠశాల సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఎంపీపీ,ఎంపీటీసీని సన్మానించిన ఎమ్మెల్యే**

వేములపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పుట్టల సునీత, శెట్టిపాలెం ఎంపిటిసి సభ్యుడు పల్ల వీరయ్య పదవి కాలమ్ పూర్తి చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని



సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఐదేళ్ల పదవి కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారని పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేసే నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని అలాగే ప్రజలు కూడా గుర్తిస్తార



న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తమ్ముడబోయిన అర్జున్ మాలి కాంతారెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేషన్ ..కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన "ఇంటింటా ఇన్నోవేషన్" గోడపత్రికను జిల్లా






కలెక్టర్ సి. నారాయణరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం నూతన ఆవిష్కరణల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆవిష్కర్తలు ఆగస్టు 3లోగా నూతన ఆవిష్కరణలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సెల్ ఫోన్ నెంబర్ 9100678543 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామము, మండలం, జిల్లా ,ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణకు సంబంధించిన వివరణ 100 పదాలతో రాసి పంపించాలని,అలాగే ఆవిష్కరణ కు సంబంధించిన నాలుగు ఫోటోలను, రెండు నిమిషాల వీడియోను పైన పేర్కొన్న సెల్ ఫోన్ నెంబర్ కు స్కాన్ చేసి అప్లై చేయాలని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిపిఓ మురళి ,ఇంటింటా ఇన్నోవేషన్ నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ మాలోతు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి...కలెక్టర్ నారాయణ రెడ్డి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి, పిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు . జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూశారు.ప్రజావాణి ఫిర్యాదులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదులు జాప్యం చేయకూడదని, మండల, గ్రామస్థాయిలో సైతం ఇదే పద్ధతిని అనుసరిస్తే ప్రజల ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని, దానివల్ల ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. కాగా సోమవారం (78) ఫిర్యాదులు రాగా వీటిలో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు ,హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి .పూర్ణచంద్ర ,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ , జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# వేయికోట్ల క్లబ్బులో కల్కి

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది.



# 2న విడుదలవుతున్న తిరగబడరసామీ..మూవీ

## రాజ్‌తరుణ్ వివాదంతో సర్వత్రా ఉత్కంఠ

రాజ్ తరుణ్, దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి కాంబినేషన్ లో వస్తున్న 'తిరగబడరసామీ' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాజ్ తరుణ్ సరసన వివాదాస్పద నటి మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార వీడియోలు ఈమధ్యనే విడుదలయ్యాయి, సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి కూడా. రాజ్ తరుణ్ ప్రియురాలు అని చెప్పుకుంటున్న లావణ్య కారనంగా ఇప్పుడు వీరిద్దరి మధ్య ఎఫైర్ పోలీస్ స్టేషన్లు, కేసుల దాకా వెళ్లింది. ఈ కేసు ఇప్పుడు దర్యాప్తులో వుంది. లావణ్య తన ఫిర్యాదులో, రాజ్ తరుణ్ కి ఈ 'తిరగబడరా సామీ' సినిమాలో నటించిన కథానాయకురాలు మాల్వి మల్హోత్రాకు మధ్య సంబంధం వుంది అని ఆరోపించింది. ఆధారాలు కూడా పోలీసులకి ఇచ్చినట్టుగా తెలిసింది. అయితే ఇదే సమయంలో రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రాలు నటించిన ఈ సినిమాని ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చెయ్యడానికి నిర్వాహకులు సన్నద్ధం అయ్యారు. రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రా ఈ ఇద్దరూ ఇప్పుడు వివాదంలో ఉండడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ వివాదం ఈ సినిమాకి ప్లస్ అవుతుందా, లేక మైనస్ అవుతుందా అన్న చర్చ నడుస్తోంది. ఈ సినిమాలో ఇంకో కథానాయకురాలి మన్నారా చోప్రా కూడా వుంది.దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి చాలా సంవత్సరాల తరువాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇంతకు ముందు అతను 'యజ్ఞం', 'వీరభద్ర', 'ఆటాడిస్తా', 'పిల్లా నువ్వులేని జీవితం' లాంటి సినిమాలు చేశారు. ఇప్పుడు చాలా విరామం తరువాత 'తిరగబడరా సామీ' అనే ఈ సినిమాకి దర్శకత్వం వహించి ఆగస్టు 2వ తేదీన వస్తున్నారు.



# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

## మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార





ఈ ఏడాది ప్రారంభంలో 'భమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. ముమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.

# లావుగా ఉంటే ..పెళ్లి చేసుకోకూడదా ?

## నటి రోహిణి ఒకింత ఆగ్రహం

తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు.





# ఛోళీకే పీఛే క్యాహై అంటూ..మాధురి స్టెప్పులు

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 1993లో వచ్చిన ఖల్‌నాయక్ సినిమాలోని పాట ఇది. సంజయ్ దత్, మాధురీ దీక్షిత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం సూపర్ హిట్ అవ్వడమే కాకుండా అప్పట్లో సంచలనాలు సృష్టించింది. ఈ సినిమాలోని చోలి కే పిచే క్యా హే పాటకు మాధురీ దీక్షిత్, నీనా గుప్తా వేసిన స్టెప్పులు ఇప్పటికీ టాప్ స్థాయిలో ఉన్నాయి. చాలా రోజుల తర్వాత తన ఫేమస్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' పాటకు స్టెప్పులేసింది మాధురీ.

## మున్సిపల్ కార్మికులను పరామర్శించిన సిఐటియు నాయకులు



**చేర్యాల,జులై 15 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10,12 వ, వార్డులలో గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్మికులు గుస్క యాదగిరి,భూమిగారి మల్లేశం లు విధులు నిర్వహిస్తు గడ్డి మందు స్ప్రే చేస్తుండగా, సొమ్మసిల్లి పడిపోయిన భూమిగారి మల్లేశం, కాలుకు విషపు పురుగు కాటు వేసిన గుస్క యాదగిరి లను, సోమవారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ,చేర్యాల పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్ ఇరువురి కార్మికులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ఆపదలో ఉన్న కార్మికులను కూడా చూడాలని అన్నారు. ఈ కార్మికులను పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పొందిన ముప్పిడి రవి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**





నార్కెట్‌పల్లి మండలం, ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి రవి నేషనల్ బ్లడ్ ఫౌండేషన్ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు చేసిన సందర్భంగా తన సామాజిక కార్యక్రమాలు గాను ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ వారు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. రవి సేవా కార్యక్రమాల చేస్తూ డాక్టరేట్ పొందిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగోటి శేఖర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు హజరై శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమ్మపాలెం లో ఘనంగా మొహర్రం వేడుకలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో మొహర్రం పండుగ అంటే గుర్తొచ్చేది అమ్మపాలెం. ఆ గ్రామంలో అంగరంగ వైభవంగా మొహర్రం నిర్వహిస్తారు.ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలో ప్రతి ఏటా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటారు. హిందూ ముస్లింలు కలిసి సామరస్యంతో జరుపుకుంటారు. జిల్లా నలుమూలల నుంచి వేడుక చూసేందుకు భక్తులు తరలి వస్తారు. గ్రామంలో మొహర్రం వేడుకలకు పీర్ల చావడి కమిటీ అధ్యక్షుడు గాలీబ్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నిన్న తొమ్మిదో రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాల్ సైదులు జానీ రంజాన్ మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రణ కు ప్రతి ఒక్కరు సహకరించాలి

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**

మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలపై నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేస్తున్నామని కెమెరాల ఏర్పాటులో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీలకు సహాయం అందించాలని అత్యాధునిక టెక్నాలజీ యుగంలో సైబర్ నేరగాండ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని




గ్రామాలలో గుడుంబా గంజాయి, గుట్కా, జూదం కోడిపందాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ములుగు జిల్లాలోనే తాడ్వాయి మండలాన్ని నేరాలను నియంత్రించడం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని ఆయన అన్నారు.వాటిపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలు నియంత్రించవచ్చని అన్నారు. సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత 60 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

గత 60 సంవత్సరాలుగా హన్మాపురం గ్రామంలోని సర్వే నెంబరు 87 లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సేద్యం చేసుకుంటున్నా 14 ఎస్సీ కుటుంబాలకు వెంటనే నూతన పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం హన్మాపురం గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన భూమి సాగు దారులు, స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహతో కలసి స్థానిక భువనగిరి మండల తహశీల్దార్ అంజిరెడ్డి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా గ్రామంలోని దళిత ఎస్సీ కులానికి చెందిన 14 కుటుంబాలు వేలాది రూపాయలు ఖర్చు చేసి సమిష్టిగా భావి తొవ్వి, కరెంటు సాంక్షన్ ను తెచ్చుకొని మోటార్ తో నీటిని తోడి ఆ నీళ్లతో వ్యవసాయ పంటను పండించి తమ కుటుంబాలను పోషించుకున్నారని ఉన్నారు. పలుమార్లు సేద్యం చేసుకుంటున్నా భూమికి పట్టాదారు పాస్బుక్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓకు, స్థానిక తహసిల్దారుకు మెమోరండం ఇచ్చి మొరపెట్టుకుంటే ఇప్పటివరకు నూతన పాస్ బుక్స్ లు ఇవ్వలేదని ఆవేదన పడ్డారు. ఈ మధ్యకాలంలో భూమి పక్కనున్న కొంతమంది భూసాములు ఆ భూమిని కాజేయడానికి ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తక్షణం ప్రభుత్వము స్పందించి ఆ భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని, భూ అక్రమానికి ప్రయత్నిస్తున్న వారిపై



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సేద్యం చేసుకుంటున్నా 14 దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, సాగుదారులు మూడుగుల ఉపేందర్, బిచ్చాల మైసమ్మ, బిచ్చల లక్ష్మయ్య, బిచ్చాల అండలు, బండారి నరసింహ, ముదుగుల బంగారి, ముదుగుల లింగమ్మ, సింగారం నరసమ్మ, ముదుగుల లింగయ్య, ముదుగుల స్వామి, ముదుగుల పెంటమ్మ, ముదుగుల నరసమ్మ, రాజు, మహేష్, బాల్ నరసింహ, రాము, జనార్ధన్, వెంకటయ్య, జీవన్, ఆంజనేయులు, సుధాకర్, బాల్ నరసింహ, జహంగీర్, రామచంద్రం, పరుష రాములు, బిక్షపతి, భారత్, దానయ్య, మల్లయ్య, కొండల్, భాను కుమార్, నవీన్, పెంటయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగీరీశునికి తులసి దళాలు.. పువ్వులతో సహస్రనామార్చన

### వెంకటేశునికి తోమాల సేవ.. ప్రత్యేక పూలలంకరణ

### అంగరంగ వైభవంగా వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చకులు సోమవారం రోజు ఉదయం 5 గంటలకు స్వామి వారి మేలుకొలుపు , ప్రప్రథమ సేవ సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం సుప్రభాత సేవ అనంతరం సకల దేవతలు కొలువై ఉన్న గో పృష్ఠ దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 6 గంటలకు తులసి దళాలు పలు రకాల పువ్వులతో సహస్రనామార్చన గావించారు. వేద మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల నడుమ ఆగమశాస్త్ర రీతిలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే మరియు ఆలయ అర్చకులు కలసి అంగరంగ వైభవంగా వందలాది భక్తుల మధ్య నిర్వహించగా కళ్యాణం కమనీయం శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం అంటూ భక్తులు భక్తి పారావస్యంతో పొంగిపోయారు. స్వామివారి ధర్మ దర్శనానికి గంట సమయం , ప్రసాదాల విక్రయాల క్యూ లైన్ లలో ఆర గంట సమయం పడుతుంది. స్వర్ణగిరిలో జరుగుతున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 1 వేయి 800 మందికి పైగా భక్తులు నిత్య అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ , మురళీకృష్ణలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదివిన వారిని నియమించాలి

### –అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి



**చేర్యాల,జులై 15 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మెడికల్ కళాశాలలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, హెల్త్ కేర్ విభాగాలలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదివిన వారినే నియమించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం చేర్యాల మండల మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తమ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిస్ట్రిక్ట్ క్వాలిటీ ఆఫీసర్లు గా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదివిన వారి సేవలు వినియోగించు కుంటున్నాయని,అదేవిదంగా తెలంగాణ ప్రభుత్వం కూడా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదివిన వారిని మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులలో నియమించాలని కోరారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు చదివిన వారు తెలంగాణ లో చాలా మంది ఉన్నారని,వారిని నియమించడం ద్వారా డాక్టర్లలు పని భారం తగ్గడమే కాకుకుండా పేద మధ్య తరగతి వారికి నాణ్యమైన సేవలు అందిచబడుతాయని తెలిపారు. వైద్యశాఖ మంత్రి వెంటనే స్పందించి హెల్త్ కేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అస్సోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గోపాల్ రెడ్డి, ఉదయ్, రీతిక, హరీష ,శ్రీకాంత్, ప్రొఫెసర్ ఆచార్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా.అమ్మ మాట అంగన్వాడీ బాట లో కౌన్సిలర్.

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలక పరిది మేడ్చల్ ప్రాజెక్ట్ దుండిగల్ సెక్టార్ 15 వార్డ్ శ్రీరామ్ నగర్ అంగన్వాడి సెంటర్లో సోమవారం.అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 15 వార్డు కౌన్సిలర్. నర్సింగ్గం భరత్ కుమార్ శ్రీరామ్ నగర్ కాలనీ లో పిల్లలతో ర్యాలీగా బయలుదేరి. అనంతరం ఈ సందర్భంగా.కౌన్సిలర్ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఇలాంటి అంగన్వాడి సెంటర్లో పేరు నమోదుకు అందరికీ తెలియచేయాలంటూ కోరారు. అంగన్వాడి సెంటర్ టీచర్ ప్రేమలత మాట్లాడుతూ. రెండున్నర సంత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలందరినీ అంగన్వాడీ లలో చేర్పించాలని అన్నారు. కాలనీలో పిల్లల తల్లి దండ్రులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్ ప్రేమలత వివో లు ఏ ఎల్ ఎం ఎస్ సి సభ్యులు బస్తీ దవఖాన వైద్య బృందం స్థానిక నాయకులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## ఆదిత్య ఫార్చున్ హైట్స్ లో లిఫ్ట్ కేబుల్ తెగి ఒకరు మృతి మరో ఇద్దరికి గాయాలు...

### నిర్మాణ కంపెనీ నిర్లక్షం వల్లే చనిపోయాడని బంధువుల ఆరోపణ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

నిర్మాణంలో ఉన్న భవనంలో ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..హాఫిజ్ పేట్ మంజీర రోడ్డులో ఆదిత్య ఫార్చున్ హైట్స్ పేరుతో హై రైస్ బిల్డింగ్ నిర్మిస్తున్నారు. అదే కంపెనీలో ఉప్పల లక్ష్మీనారాయణ (56) సైట్ ఇంజనీర్ గా 10 సం రాలుగా పనిచేస్తున్నాడు. స్థానిక గచ్చిబౌలిలోని అంజనారులో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నిర్మాణంలో ఉన్న భవనంపైకి లక్ష్మీనారాయణ పనిమీద వెళ్ళాడు. అయితే ఈ క్రమంలో 9వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి కిందపడడంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇద్దరికికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఉదయ్ కంపెనీ నిర్లక్ష్యం వల్లే తన తండ్రి మృతి చెందాడని పోలీసులు కూడా కేసు నమోదు చేయడంలో నిర్లక్షం వహించారని ఆరోపించారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రారంబించిన.కౌన్సిలర్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ పురపాలక పరిది దొమ్మర పోచంపల్లి గండి మైసమ్మ అంగన్వాడి సెంటర్లో సోమవారం. అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోలా.సాయి యాదవ్ సాయి పూజ కాలనీ లో పిల్లలతో నినాదాలతో ర్యాలీగా బయలుదేరి. అనంతరం ఈ సందర్భంగా.కౌన్సిలర్ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఇలాంటి అంగన్వాడి సెంటర్లో పేరు నమోదుకు అందరికీ తెలియచేయాలంటూ కోరారు. అంగన్వాడి సెంటర్ టీచర్ మీనా దేవి మాట్లాడుతూ. రెండున్నర సంత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలందరినీ అంగన్వాడీ లలో చేర్పించాలని అన్నారు. కాలనీలో పిల్లల తల్లి దండ్రులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్ల మీనాదేవి. వివో సుకన్య ఏ ఎల్ ఎం ఎస్ సి సభ్యులు బస్తీ దవఖాన వైద్య బృందం స్థానిక నాయకులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకం...



వార్త 2లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 16 జులై 2024

పేజీలు : 8

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జీఓ 10ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ...మిగతా 2లో







## ముందస్తు అక్రమ అరెస్టులు విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేవు

వార్త 8లో



## నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హౌస్ అరెస్ట్

వార్త 8లో

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చెయ్యండి

### ఉప ముఖ్యమంత్రికి రెవెన్యూ అధికారుల విన్నపం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గడిచిన కాలం లో తెలంగాణ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రావు, ఫణి కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ కుమార్ లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన బట్టి విక్రమార్క తప్పకుండా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత అసలే వర్షాకాలం వర్షపు నీరు గుంటలో నిండిన పోయినచో వాహనదారులకు మరియు పాదచారులకు అందులో పడిపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే ఈ యొక్క గుంటను పూడ్చి వేయాలని స్థానికులు తెలియ చేశారు.



# పాలేరు నియోజకవర్గంలో డెంగ్యూ పంజా

### -జల్లెపల్లి గ్రామంలో డెంగ్యూ కేసులు

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని పలు గ్రామాలలో జ్వరం బాధితులు ఎక్కువ అవుతున్నారు. ముఖ్యంగా తిరుమలయపాలెం మండలం జల్లేపల్లిలో పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదయినాయి.

వార్త 8లో



## ఉత్తమ శాస్త్రీయ సంగీత వేత్త డాక్టర్ చక్రవర్తుల రంగాచార్యుల దంపతులకు ఘనంగా సన్మానం

వార్త 8లో

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్ పెంచుతూ, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని దానికోసం కొత్త జీఓ ఇవ్వాలని కోరారు. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని, 24 రోజుల సమ్మె వేతనం, ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రిటైర్మెంట్ సమయంలో టీచర్కు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని కోరారు. వేతనాలు ప్రతినెల 5 లోపు చెల్లించాలని, రెండో పిఆర్సి ప్రకారం 5 శాతం ఐఆర్ వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, జీఓ 11ను సవరించాలని కోరారు ఐసిడిఎస్ లో ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దు చేయాలని ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింప చేయాలన్నారు. పీఆర్సి బకాయిలు జూలై 2021 అక్టోబర్ నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు అమలు చేయాలని, జీఓ 14, 8 లను సవరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొందు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రషీదా బేగం, గుంటి విజయ, రాధభాయి, వసీమ బేగం, లక్ష్మీ, నాగమ్మ, పాల్గొన్నారు.

# దారి మూశారు... పునరుద్ధరించాలని ధర్నా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం జేత్య తండా గ్రామపంచాయతీలోని బిసి కాలనీ వెళ్ళే దారిని మూసివేశారని పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్తులు స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు సోమ వారం ధర్నా చేశారు. విషయాన్ని అధికారులు దృష్టికి 35 కుటుంబాల ప్రజలు తీసుకురావడం జరిగిందని 35 సంవత్సరాలుగా లేని పంచాయతీ ఈ మధ్యకాలంలో కొంతమంది కావాలని ఎస్టీ, బీసీ ప్రజల మధ్య వివక్షత తీసుకొచ్చి బాటను పూడిపారన్నారు. బీసీ ప్రజలు చనిపోతే మా ఇండ్ల మధ్య నుంచి తీసుకురావద్దని వివక్షత చూపుతూ బాటను పూడిపేశారన్నారు. సొంత భూములు బాటను నడవద్దని ఆంక్షలు విధించారన్నారు. ఎస్టి, బిసి ఇళ్లన్నీ కూడా గ్రామపంచాయతీ రికార్డులో నమోదయి ఉన్నాయని, ఇళ్ల స్థలాలు బాటలు గ్రామ కంఠం పరిధిలోకి వచ్చాయన్నారు. 35 ఏళ్లుగా కలిసి ఉన్న ఎస్టీ బీసీ ప్రజలను తమ స్వార్థం కోసం కుల తత్వంతో రెచ్చగొడుతున్నారన్నారు. వెంటనే పరిష్కారం చేయాలని ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబులను మళ్లీ కోరారు. బాటను రెవిన్యూ, పోలీస్ అధికారులు కూడా సందర్శించి విచారణ



కూడా చేశారన్నారు. అయినా బజారుకు అడ్డంగా కట్టిన గోడను తీసివేయకుండా అలాగే ఉంచారన్నారు. 35 కుటుంబాల బీసీ ప్రజలకు ఎక్కడ నుంచి వెళ్లే దారి లేదని చుట్టూ పంట పొలాలు విద్యార్థులు చదువుకునేందుకు ఏదైనా ఆపద వచ్చిన ప్రజలు హాస్పిటల్ కి వెళ్ళేందుకు చాలా ఇబ్బందిగా ఉన్నదని తమరు వెంటనే సమస్యను పరిష్కరించాలని అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పొత్తుగంటి, కాశీ, మాజీ ఉప సర్పంచ్ చిర్ర మల్లేష్, రమణ, శ్రీను, ఎలకాని శ్రీను, దొండ నాగయ్య, హరి, నారాయణలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో బడిబాట



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ అర్బన్ పరిధిలో గాంధీనగర్, హౌసింగ్ బోర్డ్, ఈదులగూడ, సీతారాంపురం, బంగారిగడ్డ ముత్తిరెడ్డికుంట, సంతోష్ నగర్, శాంతినగర్ అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమతా ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడి బాట ప్రారంభ రోజు సోమవారం తల్లులు, కిషోర బాలికలు, స్వయం సహాయక సంఘాలతో ర్యాలీలను నిర్వహించారు. తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాలలో సమావేశాలు నిర్వహించి ప్రి స్కూల్ కార్యక్రమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పి. రేవతి, అంగన్వాడి టీచర్లు బొందు పార్వతి, ప్రమీల, నిర్మల, బెజ్జం



నాగమణి, స్వరాజ్యం, రషీడాబేగం, గుంటి విజయ, అరుణ, జె.మల్లీశ్వరి పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకం...

**వనమహోత్సవ లక్ష్య సాధనకు కృషి చేయాలి...**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్యాల వారీగా ఆయా శాఖలు మొక్కలను నాటాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు, జిల్లాలోని సమీకృత అదనపు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో వనమహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలో మొత్తం 2,627,800 మొక్కలను నాటే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకై వనమహోత్సవ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించడంలో జిల్లాను అగ్రగామిగా నెలకొల్పాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అభిమానులు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని బండి రమేష్ ను శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కరించి ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిగర్వి, మృదు స్వభావి సంఘ సేవకులు, బి.ఆర్ ట్రస్టు ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్న బండి రమేష్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ప్రజలకు విశిష్ఠ సేవలను మరింత గా అందించాలని ఉదయ్ కిరణ్ అభిలషించారు.



# టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కారం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



తెలంగాణ రాష్ట్రంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారము అలానే జీవో నెంబర్ 10 ను రద్దు చేయాలి రిటైర్మెంట్ బెన్ఫిట్స్ పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోలు ఇవ్వాలి పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలి 24 రోజుల సమ్మె సందర్భంగా సమ్మె హామీలన్నీటిని అమలు చేయాలి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత ఈ సందర్భంగా మాట్లాడుతూఆనాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు 24 రోజుల్లో నిరవధిక సమ్మె చేశారు ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ లతో చర్చలు జరిగాయి హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇప్పుడొస్తున్న జీవితంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలని టిఏడీఏలు ఆన్లైన్ యాప్ లన్నిటిని తీసేసి ఒకటే యాప్ ఉండే విధంగా ప్రమాద బీమా రెండు లక్షలు డిమాండ్ అన్నిటిని ఒప్పుకొని ఆనాటి ప్రభుత్వం సమ్మె విరమించండి అని చెప్పడం జరిగింది అక్టోబర్ 4 2023న సమ్మె ని విరమించడం జరిగింది అని తెలిపారు. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి మరియు అధికారులకు యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చాము అనేక ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో చేసాము ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా చేస్తూ అప్గ్రేడ్ చేస్తూ జివో ని విడుదల చేయడం జరిగింది అంగం రిటైర్మెంట్ టీచర్ కి లక్ష రూపాయలు ఆయాకు 50 వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ మాత్రమే ఇస్తామని చెప్పి గత ప్రభుత్వ హామీలను దొంగలతో కి వీటిని ఇంత మంచి చెప్పడం జరిగింది కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో రాకముందు మేనిఫెస్టోలో 18 వేల రూపాయలు వేతనాలు పెంచుతామని పిఎఫ్ ఎస్ సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వాల హామీలు నెరవేర్చకపోగా వ్యతిరేక విధానాలను వేగవంతం చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తీవ్ర ఆందోళన గురవుతున్నారు కార్యక్రమంలో సి.ఐ.టి.యు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ సి.ఐ.టి.యు జిల్లా నాయకులు సి.శోభన్, టీచర్లు సువర్ణ, ప్రవీణ,జనప్రియా, లక్ష్మి, కావేరీ, లక్ష్మి కాంతమ్, రూపా, శ్రీలత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల జిల్లా ప్రధాన జెర్కోని రాజు నియామకం



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు షాద్‌నగర్ లో 14,15 తేదిలలో జరిగాయి. మొదట రోజు అనగా 14 వ తేదిన బహిరంగ సభ వికలాంగుల హక్కులు, డిమాండ్స్ గురించి చర్చించడం జరిగింది. రెండవ రోజు అనగా 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కురువునేల్లి వేంకట్ అధ్యక్షుతన రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడుగా అశాన్నగారి భుజంగరేడ్డి, ప్రదాన కార్యదర్శిగా జెర్కోని రాజు, ఉపాధ్యక్షులుగా చేగురి శేఖర్, కోశాదికారిగా నాగార్జున, శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శిగా అబ్బే సంతోష జిల్లా కమిటీ సభ్యులుగా 16మందిని, 8 మందిని కోఆప్షన్ సృభులుగా ఉంచడం జరిగింది. జిల్లా ఆఫిస్ బేరర్స్ గా 10 మందిని ఎన్నుకోవడం జరిగింది. భవిష్యత్తు లో వికలాంగుల కోసం జిల్లా ప్రదాన కార్యదర్శి జెర్కోని రాజు నిర్విరామంగా పనిచేస్తామని తెలిపారు.

# శభాష్...! ఎస్సై సతీశ్ కుమార్ ..!!

**కేసులు దర్యాప్తు చేసి పరిష్కరించడంలో తనదైన శైలి...!!!**

**సిబ్బందిపై తనదైన ముద్ర...!!!**

**జనగామ, అక్షత ప్రతినిధి:**

సమస్యలు పరిష్కారం చేయడంలో, వాటిని ఏ విధంగానైనా పరిశోధించి బాధ్యతగా మానవత దృక్పథంతో పరిష్కారం చూపి పోలీస్ అధకార మన్నలను పొందుతూ, పార్టీలకు అతీతంగా పనిచేస్తుండడంతో మండల పరిధి గ్రామాల ప్రజలు ఆయనను శభాష్, ఎస్సై... సతీశ్ కుమార్... అంటున్నారు. స్టేషన్ పరిధిలో గల సిబ్బందిని సమస్వయ పరిచి తగు సమయంలో సూచనలు చేసి వారిలో ఎలా మార్పు తేవాలో తనదైన శైలిలో వారిని ముందుకు ఎలా నడపాలో తెలిసిన సబ్ ఇన్స్పెక్టర్ అని అభినందిస్తున్నారు.. పలు గ్రామాల నుండి ఫ్యామిలీ పంచాయతీలు, భూవివాద సమస్యల పై వచ్చిన ఫిర్యాదుదారులను, ఒక వైపు గౌరవిస్తూ కొత్త చట్టల గురించి తెలియజేస్తూనే తప్పు చేసిన వారి పై పార్టీలకతీతంగా కేసులు నమోదు చేయడం పట్ల ఆయన దగ్గరకి వెళ్తే తప్పక న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని, మండల రైతులు ప్రజలు వెల్లడిస్తున్నారు. వచ్చిన భూవివాద కేసులలో సిపి రంగనాథ్ ను ఆదర్శంగా తీసుకొని, క్షేత్రస్థాయిలో భూమి మోకా పైకి వెళ్లి సేద్యంలో ఎవరున్నారు. పట్టా పాస్ బుక్కు ఎవరికి ఉన్నది. రెవిన్యూ ప్రకారం పట్టా పాస్ బుక్కు ఉన్నప్పటికీ పొజిషన్లో ఎన్నో సంవత్సరాల నుంచి ఉంటున్నాడని పక్క రైతుల నుండి వివరాలు తెలుసుకొని, పొజిషన్ డిస్ట్రబ్ చేసిన వారి పై తనదైన శైలిలో కేసులు నమోదు చేశారు. ఏదైనా




ఫిర్యాదు అందుతే విచారణ చేసి న్యాయం చేకూర్చడం గమనార్హం. నేటి పోలీస్ స్టేషన్ లో స్పష్టమైన మార్పు కనబడుతుంది అనడానికి దర్శనం సిబ్బంది సమయ పాలన, డిసిప్లేన్ క్రమం తప్పకుండా డ్యూటీలు నిర్వర్తిస్తూ, సూచనలు తూచా తప్ప కుండా పాటిస్తూ కేసులను నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తూ, వాటి పరిష్కారాల, అన్నీంట్టినీ కృషిచేయడమే.. బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ భాధ్యతలు చేపట్టి నాటి నుండి నేటి వరకు సుమారు 12 నెలలు అవుతుంది.. ఇప్పటివరకు ఏడాది కాలంలో భూ వివాద సమస్యలు 254 వరకు వచ్చిన కేసులలో 130 కేసులో ఎఫ్ ఐ ఆర్ చేసి కోర్టు కు హాజరు పరిచారు. ఫ్యామిలీ గొడవలు, లాంటి మిగితా కేసులు స్టేషన్ లో సమన్వయపరిచారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి కేసును పెండింగ్ లో ఉంచకుండా పరిష్కార దిశగా పనిచేస్తున్నట్లు, శభాష్ ఎస్ఐ సతీష్ అంటూ పలు వివాద కేసులపై పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన మండల పరిధి పలు గ్రామాల రైతులు, ప్రజలు వెల్లడించారు.

# ఇండేల్ మనీ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎలాంటి అవకతవకలు జరగలేదు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న ఉన్న ఇండల్ మనీ ప్రైవేట్ లిమిటెడ్ బ్యాంకులో అవకతవకలపై శనివారం నాడు వెలుగులోకి వచ్చిన వార్తకు బ్యాంక్ అధికారులు పూర్తి వివరణ ఇచ్చారు బ్యాంకు మేనేజర్ పై వచ్చిన ఆరోపణలు ఆ వాస్తవమన్నారు బ్యాంకులో ఎలాంటి అవకాతవకులు జరగలేదని బ్యాంకుకు వచ్చిన కస్టమర్లతో సమస్యను తెలుసుకొని ఆన్లైన్ లోప్రతి నెల కట్టే పేమెంటు సరిగ్గా కట్టకపోవడం వల్ల వడ్డీ రేటు పడడం జరిగిందని అధికారులు తెలియజేశారు.ఆన్లైన్లో సమస్యలను పరిష్కరించామని ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని నేరుగా మా బ్యాంకు వద్దకు వచ్చి సమాచారం తెలుసుకోవచ్చని బ్యాంకు అధికారులు తెలియజేశారు.

# బైకును వెనుక నుండి ఢీ కొట్టిన కారు

**వత్సవాయి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఇద్దరు యువకులకు గాయాలు**

**క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి మానవత్వం చాటుకున్న బిజెపి పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు**

**సాతులూరి మానవత్వాన్ని అభినందించిన స్థానికులు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్ లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై కారు బైకును వెనుక నుంచి ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయినాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా వత్సవాయి నుండి హైదరాబాద్ కు ద్విచక్ర వాహనంపై పొన్న రాహుల్, శ్రీరామ్ దినకర్లు సాఫ్ట్వేర్ ఉద్యోగం డ్యూటీలో చేరేందుకు వెళుతున్నారు. కాగా వెనుక నుండి హైదరాబాద్ కు వెళున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు రోడ్డుపై పడ్డారు. తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న యువకులను చూసిన కోదాడ పట్టణ బిజెపి అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు 108 కు సమాచారం ఇచ్చి



దగ్గరుండి ప్రధమ చికిత్స చేయించారు అనంతరం క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించి మానవత్వం చాటుకున్నారు. బైకును ఢీ కొట్టిన కారు ఆపకుండా వెళ్ళిపోయిందని బాధితులు తెలిపారు ఆపదలో ఉన్న యువకులను కాపాడి



మానవత్వం చాటుకున్న సాతులూరి హనుమంతరావును స్థానికులు అభినందించారు.

# మునిపంపుల ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సౌకర్యం అందించాలి

## సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మునిపంపుల ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలందించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపియం పోరుబాటలో భాగంగా మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామ నాయకత్వంతో కలసి పరిశీలించి సర్వే నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 21 సం. క్రితం పరిసర గ్రామాలకు వైద్య సేవల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వంద మంది బయటి రోగులు వస్తుంటారు. చుట్టూ 10 గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యాలకు ఇదే ఆదారం కాని ఒకె డాక్టర్,ఒకే స్టాఫ్ నర్సు ఉండటం మరియు కేవలం పగటి పూట మాత్రమే హాస్పిటల్ నడవడంతో అత్యవసర వైద్య సదుపాయాల కోసం దూర ప్రాంతాలకు వెల్లాల్సిన దుస్థితి ఏర్పడింది.ప్రాథమిక వైద్యం అందలేక ప్రమాదాలు జరిగినపుడు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.సీజనల్ వ్యాదులతో ప్రతి నిత్యం రోగులు వస్తూ వైద్యం అందక ప్రయివేటు డాక్టర్లను ఆశ్రయిస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రజా ప్రయోజనార్థం 24 గంటల వైద్య సౌకర్యం అందించి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపియం శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్,నాయకులు తాళ్ళపల్లి జితేందర్,తొలుపునూరి చంద్ర శేఖర్,యండి మైనొద్దిన్, నోముల రమేష్,మేడి బాషయ్య,సిరిశాల యాదగిరి, బొడ్డుపల్లి సంధ్య,తొలుపునూరి భరత్ కుమార్,జంపాల దినేష్,బత్తిని సందీప్






# పట్టించుకోని విద్యుత్ అధికారులు ! జనరేటర్ల ఖర్చుతో రైతుల కష్టాలు



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

చింతలపాలెం మండల కేంద్రంలో గతంలో కురిసిన గాలి, వానకు అనేక విద్యుత్ స్తంభాలు విరగటంజరిగినది .ఇప్పటివరకు రైతులు కరెంటు ఏఈ లకు , లైన్మెన్ లకు ఎన్నిసార్లు విన్నవించిన అసలు పట్టించుకోవడం లేదని , రైతులు వరి, మిరప నార్లు బోర్లు కింద పోసుకోవాలన్న ,పత్తి పొలాలకు మందులు కొట్టాలన్న పొలంలలో విద్యుత్తు సరపర నిలిచిపోవడంతో నార్లు పోసి సమయం కాబట్టి ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతూ ,అందుబాటులో ఉన్నటువంటి ట్రాక్టర్ జనరేట్లను రైతులు వద్ద కిరాయికి తెచ్చుకొని వరి నార్లు పోసుకోవాల్సి వస్తుందని .ఒక గంట సేపు నారుమడి నీళ్లు పెట్టడానికి ట్రాక్టర్ డీజీలకు జనరేటర్ కిరాయి కలిపి వెయ్యి రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ,జనరేటర్లు అందుబాటులో లేనటువంటి రైతులు నార్లు పోయకుండా అలానే ఉంటున్నారని రైతులు ఆందోళన .విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో ఉన్నటువంటి అనేక పొలాలకు వెళ్లే విద్యుత్తు వైర్ల సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని జనరేటర్ వల్ల అధిక ఖర్చు వస్తుంది కాబట్టి విద్యుత్ అధికారులు వెంటనే స్పందించాలని రైతులు విద్యుత్ అధికారుల చుట్టూ ప్రదర్శన చేస్తున్నారు.



# ముజఫర్ అహ్మద్ నగర్‌లో ప్రజల నివాసాలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి..

## ఎంసిపిఐ(యు) నాయకుల వినతి

**రంగారెడ్డి జిల్లా అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి మండలం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇచ్చిన నోటీసులను ఉపసవారించుకోవాలని ఎం సి పి ఐ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు సోమవారంరోజు శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి, కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి, జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. మియాపూర్ 100 సర్వే నంబర్ లోని ముజాఫర్ అహ్మద్ నగర్ లో 35 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో కనీస



మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాలు చట్టబద్ధత చేయాలనే విజ్ఞప్తుల మేరకు ఆనాటి పూరపాలక సంఘం నేటి జిహెచ్ఎంసి, జలమండలి, రెవెన్యూ అధికారులు అలాగే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇంటి నంబర్లు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మంచినీటి సౌకర్యం వీధి దీపాలు లాంటి అనేక మౌలిక వసతులు కల్పించినారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అర కొర జీవితాలను కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి నిలువ నీడ ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గ ప్రజలకు రెవిన్యూ హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. మియాపూర్ పరిధిలోని అనేక సర్వే నెంబర్ల లో ప్రభుత్వ భూములను భూ బకాసురులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి భవన అంతస్తులు కడుతున్నారని ఎంసీపీఐ (యు) అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టింపు లేని అధికారులు ముజఫర్ అహమ్మద్ నగర్ లో సంవత్సరాల తరబడి నివాసాలు ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకొని వారి నివాసాలకు చట్టబద్ధత కల్పించాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.ఎంసీపీఐ (యు )గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య తాండ్ర కళావతి, పల్లె మురళి , అంగడి పుష్ప, వి తుకారాం నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా బీసీ నేత నారాయణవరపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## -అంగన్వాడి కేంద్రానికి కుర్చీలు వితరణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ మా గెలుపులో నారాయణవరపు శ్రీనివాస్ పాత్ర కీలకమని అనేకమైన ఆటుపోట్లు వచ్చినప్పటికీ కూడా మాతో కలిసి ముందుకు నడిచారని రానున్న రోజుల్లో ఎటువంటి అవకాశం వచ్చిన నారాయణవరపు శ్రీనివాస్ కు సముచిత స్థానాన్ని కల్పిస్తానని ఆయన అన్నారు. అనంతరం బీసీ నేత నారాయణ వరపు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆ సంఘ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్తుపల్లి లోని మసీదు రోడ్డు లో గల అంగనవాడి కేంద్రంలో చదువుకుంటున్న బాలబాలికలకు కుర్చీలను వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలోబీసీ సంఘం రాష్ట్ర నాయకులు తెళ్ళ రమేష్ మహిళ విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు తోట సుజలా రాణి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ కుల





సంఘాల నాయకులు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులతో పాటుగా పెద్ద ఎత్తున ఐదు మండలాల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డిని అభినందిస్తున్న ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియామకమై నిన్న హైదరాబాదులో హాకా భవన్లో పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సుంకేట అన్వేష్ రెడ్డి ని ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కిసాన్ కాంగ్రెస్ తరపున తన వంతు కృషి చేసినందుకు ఈ పదవి వరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమలధర్ గోపి జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి ఐలయ్య కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ నరేష్ వైరా మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతనిపు మాధవరావు కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ముదిగొండ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రరెడ్డి చింతకాని మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి

## - నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

**నాంపల్లి, అక్షత న్యూస్:**

పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాంపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 7 నేలల నుంచి 18 నేలల పెండింగ్లో వేతనాలు ఉండడంతోటి ఇల్లు గడిచే పరిస్థితిలో లేక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీతాలకు స్పెషల్ గ్రాంట్ ఏర్పాటు




చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలతో కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉన్నామని కార్మికులు ఆందోళన చెందారు. ఇంటిదగ్గర నిత్యవసర వస్తువులు కొనే స్థితి లేక రెషన్ బియ్యం తెచ్చుకొని గడుపుతున్నామని పిల్లల చదువులకు కనీసం పుస్తకాలు కొన లేని స్థితిలో లేమని వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ధర్నా అనంతరం ప్రజా పాలనలో కార్మికుల డిమాండ్లతో కూడిన వినతిపత్రం మండల పంచాయతీ అధికారి ఎంపీ ఓ ఎస్ ఝాన్సీకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లేటి హరికృష్ణ, నాంపల్లి నరేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాదెపాక మరియమ్మ, బుషిపాక వెంకటయ్య, గణేష్, రోశయ్య, వెంకటయ్య, ఎల్లయ్య ,లక్ష్మణ్, బిక్షమయ్య, రాములమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ, నరసింహ, పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ 109 డివిజన్ నుండి బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సమక్షంలో హాఫీజ్ పేట్ 109 డివిజన్ లోని యూత్ సభ్యులు, మహిళలు డివిజన్ కు సంబంధించిన వారు హాఫిజ్ పెట్ డివిజన్ ప్రెసిడెంట్ భాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో యువకులు సీనియర్ నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది, వారి అందరికీ కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం మీరు నేను అందరం కృషి చేయాలని , తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని చెప్పారు , డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీస్కొని రావాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారి లో సుదీశ్, రోషన్, సలీం , గౌస్, మ్.రవి ,జైపాల్ , దస్థప్ప , విజయ్, అబ్రహం , డి రవి ,సల్మాన్ రాజ్ ,జొహెయిల్, సునీల్ , అనిల్ ,రాజు , రాబట్, రోహిత్ లు చేరారు.



# యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు పెద్ద బోయిన ఎన్నిక

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ ) తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి గా పెద్దబోయిన వీరబాబు నుఎన్నుకున్నట్లు ఆ సంఘ జాతీయ కో-



కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. సిగ్గు చేటు అన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

## విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి– పాలవెల్లి రమేష్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని పాలవెల్లి రమేష్ హెడ్ కానిస్టేబుల్ లైజెన్ ఆఫీసర్ హైకోర్టు అన్నారు. తను పేదరికం నుండి వచ్చిన వాడిని అని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగానని పేదరికం ఏమిటి ఆ బాధ ఏందో నాకు తెలుసు అని అందుకే ఇద్దరు పిల్లలకు సహాయం చేయడం ప్రారంభించిన నేను నా ప్రయాణం వందల మంది పిల్లలకు ప్రతి సంవత్సరం ఒక నెల జీతం మొత్తం పేద పిల్లల చదువు కోసం ఖర్చు పెడతానని వారు అన్నారు.సోమవారం జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన తను పేద పిల్లలకోసం బ్యాగ్ లు, షూస్,సాక్సులు,పెన్నులు, ప్యాడ్ లు, వాటర్ బాటిల్స్ లను,ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలకు ఒక ఆలేటి ఆటం పిల్లల కు, అపూర్వ బధిరుల పాఠశాల పిల్లలకు మొత్తం 53 మంది పిల్లలకు సుమారు డెబ్బై వేల రూపాయలు ఖర్చు చేసి పిల్లలకు పంపిణీ చేశానని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల బాగుకోసం తన సొంత ఖర్చులతో బ్యాగ్ లు, షూస్,సాక్సులు,పెన్నులు, ప్యాడ్ లు, వాటర్ బాటిల్స్ లను ఇవ్వడానికి ముందుకు వచ్చిన రమేష్ దాన గుణం అభినందనీయమని అన్నారు. కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్స్, స్టేషనరి సామాగ్రి పంపిణీ



## – పివిపియం రావు మెమోరియల్ పీకే మెహరాజ్ యూఎస్ఏ సహకారంతో పంపిణి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పివిపియం రావు మెమోరియల్ పీకే మెహర్ ( యూఎస్ఏ)సహకారంతో సోమవారం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి తో పాటు భోజన ప్లేట్లు మరియు అంగన్వాడి విద్యార్థులకు ఆట వస్తువుల కిడ్స్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బెస్ట్ సేవా సొసైటీ గత నాలుగు సంవత్సరాలు నుండి విద్య వైద్య , ఉపాధి సామాజిక చైతన్య అంశాల పట్ల అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని ఇదే స్ఫూర్తితో ప్రైవేటు బడుల కంటే దీటుగా ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం మా సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు.నేను గత 45 సంవత్సరాల క్రితం ఊరిని వదిలి వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఊరు పై ఉన్న మమకారంతో ఉన్న ఊరికి ఏదో ఒక రకంగా సేవ చేయాలనే సంకల్పం దృఢంగా ఉండడం మూలంగానే బెస్ట్ సేవా సొసైటీ అందర్నీ కలుపుకుంటూ ఇంకా అనేక రంగాలలో అభివృద్ధి కొరకు గ్రామంలో అనేక అవకాశాలను కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ చైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు , ఆర్గనైజర్ వేముల సైదులు , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత , ప్రభావతి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు , రాజన్ బాబు , భద్రయ్య , గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , రాజు , రమేష్ , శివ కుమార్,స్వప్న , అంగన్వాడీ టీచర్స్ గోవర్ధనమ్మ , యశోద , ఉమ తదితరులు పాల్గొన్నారు.




# రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ సమస్యను సిబ్బంది కొరతను పరిష్కరించాలి

## రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గత మూడు రోజులుగా నెలకొన్న సర్వర్ ప్రాబ్లం సమస్యను ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం రిజిస్ట్రేషన్ ,ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వర్ ప్రాబ్లం ఉండటంవల్ల ప్రజలకు రిజిస్ట్రేషన్ లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగడం లేదన్నారు. గత మూడు రోజులుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ ప్రాబ్లం ఉండటం వల్ల ప్రజలు వందలాదిమంది నిరీక్షించాల్సి వచ్చిందని అన్నారు. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది కొరత కూడా ఉన్నది తాగేందుకు మంచినీరు, కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో పాటు వర్షాకాలంలో వర్షం లోనే తడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు .ప్రభుత్వం స్పందించి నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మంజూరు చేసి నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా గత మూడు రోజులుగా సర్వర్ ప్రాబ్లం చేత రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వేలాదిమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే సర్వర్ ప్రాబ్లం ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి కారణమన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సర్వర్ ప్రాబ్లం రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు అవసరమైతే సిబ్బందిని పెంచాలని విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్రషెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్ కు అభినందనల వెల్లువ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన నగరగాని ప్రీతమ్ కు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమ వారం రోజున హైదరాబాద్ లోని కార్యాలయంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి వారు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోతరాజు లాలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మ నరసయ్య బీసీ సంఘ నాయకులు మామిడ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూ కబ్జా అక్రమ నిర్మాణంపై బాధితుల ఆక్రందన

### -సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్

### -నిలుపుదలపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సూచన

### -సిపి కు సమాచారం పై హామీ






**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

తమభూమిని బలవంతంగా కబ్జా చేయడమే కాకుండా వాసిరెడ్డి శ్రీనివాసరావు కోన గోవిందరావు తమ్మారపు లక్ష్మణ్ అనే వ్యక్తులు అక్రమ నిర్మాణాలు మొదలుపెట్టారని బాధితులు చేపూరి పద్మ శ్రావణి నైనిషా నవ జ్యోతి సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎదుట తమ ఆక్రందన వినిపించగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వివిధ సంఘాల నాయకులు బాధితులు తెలిపారు.అంతేకాకుండా ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు నిలుపుదల చేయాలని సూచిస్తానని పేర్కొన్నట్లు వివరించారు.అదేవిధంగా ఈ అంశంపై సిపి కు సైతం తగిన సమాచారం పంపుతానని అన్నారు. వివిధ సంఘాల నాయకులు బాధితుల కథనం మేరకు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 494 లో వచ్చే రోటరీ నగర్ అంతర్భాగ శ్రీ నగర్ రోడ్డు నెంబర్ 15 సందులో 15 / 02 / 13 లో బాధితులు నివసిస్తున్నారు.ఈ సర్వే నెంబరు పరిధిలో 13 సంవత్సరాల క్రితం మూడు ఎకరాల 1.33 కుంటల స్థలాన్ని చేపురి పద్మ చేపురి సంధ్యారాణిలు కొనుగోలు చేశారు. కాగా ఈ భూమి తమదని గత కొంతకాలంగా తమకు అన్ని విధాలుగా వేధిస్తున్న వాసిరెడ్డి శ్రీనివాసరావు కోన గోవిందరావు తమ్మరపు లక్ష్మణ్ లు ఇటీవల తమ భూమిని బలవంతంగా ఆక్రమించుకొని ఆ భూమిలో అక్రమ నిర్మాణం మొదలు పెట్టారని అవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై జిల్లా హైకోర్టు లలో కేసు నడుస్తూ తుది తీర్పు పెండింగ్ లో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో వెళ్లకూడదనే నియమ నిబంధన ఉన్నప్పటికీ సదరు నిందితులు వీటిని అతిక్రమించి స్థలం కబ్జా చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను మొదలు పెట్టారని తెలిపారు. ప్రశాంతమైన ఖమ్మం నగరంలో ఇటువంటి చర్యలు శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉన్నత అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బృందంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు సీనియర్ ఉద్యమకారులు పగడాల నరేందర్ మందడపు శంకర్రావు రాచమల్ల ఉమా యాదవ్ మహాత్మా జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయకుమార్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ఎంబీసీ చైర్మన్ బాసాటి హనుమంతరావు ఉద్యమకారులు రెడ్డి బోయిన వరలక్ష్మి బాలిన భాస్కర్ రెడ్డి భూక్యా శ్రీనివాస్ నాయక్ దేవల్ల నాగేశ్వరావు జల్లిపల్లి సైదులు తాడొజు వెంకట చారి శ్రీనివాస్ నాగేశ్వరరావు అనంతలక్ష్మి స్వరూప ధనలక్ష్మి ఆకారపు కృష్ణవేణి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి పరీక్షలో ఫెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలి -జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఒక్కసారి పరీక్షలో ఫెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలని కష్టం వచ్చినప్పుడు ధైర్యం కోల్పోకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పాఠశాల విద్యార్థులకు సూచించారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సందర్శించారు.సోమవారం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ క్లాస్ రూంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు.తాను ఐఎఎస్ స్థాయి కి ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. చదువు తో పాటు ఆటల్లో కూడా ముందుండాలని కలెక్టర్ అన్నారు.ఒక్కసారి పరీక్షలో ఫెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.పాఠశాలకు కావల్సిన మౌళిక సదుపాయాల గురించి కలెక్టర్ వి ద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యా యులు డి రాజేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్లు ప్రారంభం

### సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం



**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

మండల పరిధిలోని సీత్య తండా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి సిసి రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు పూర్తిగా అ సిసి రోడ్డు పనులను నామమాత్రంగా ఇసుక లేకుండా పూర్తిగా డస్ట్ వాడి రోడ్లను వేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు దీనిపై మండల పంచాయతీరాజ్ అధికారినీ వివరణ కోరగా నాకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు అంటే అధికార పార్టీ నాయకులు గ్రామాలలో సిసి రోడ్లు పనులు చేయాలంటే ఏ అధికారి అనుమతులు అవసరం లేదని గ్రామస్తులు వాపోతు న్నారు ఇటువంటి నిర్మాణాలను శాసనసభ్యులు దృష్టి సారించి పునరుత్వం కాకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# 11 లక్షల విలువగల నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం.. కేసు నమోదు, ఇద్దరు నిందితులు రిమాండ్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశం నందు కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆదివారంతెల్లవారుజామున పట్టణ ఇన్స్పెక్టర్ తన సిబ్బంది తో కలిసి సూర్యపేట పట్టణములోని శంకర్ విలాస్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేయగా, రెండు ఆటొలు అనుమానస్పదముగా వస్తుండగా, అట్టి వాహనాలను ఆపి తనిఖీ చేయగా, అట్టి రెండు ఆటొలలో ప్రభుత్వము వారు నిషేదించినటువంటి గుట్కా, ఖైని, టొబాకో ప్యాకెట్ లకు సంబందించిన బస్తాలు ఉన్నాయి. అట్టి వాహనాలతో పాటుగా, కూరగాయల మార్కెట్ నందు గల మంజు కిరాణము బేకరీ షాప్ వద్దకు వెళ్ళి, షాప్ నందు తనిఖీ చేయడం జరిగినది, ఆ షాప్ వెనకాల ఏర్పాటు చేసిన గది నందు 6 లక్షల విలువగల గుట్కా, ఖైని, టొబాకో బస్తాలను పట్టుబడిచేసి, షాప్ ఓనర్మాయదేవర శివసత్తి గత కొంతకాలముగా కర్ణాటక ప్రాంతములో నుండి గుట్కా, ఖైని, టొబాకో లను కొనుగోలుచేసి, అట్టివాటిని సూర్యాపేట పట్టణముకి తీసుకవచ్చి, అతని షాప్ నందు ఉంచి, షాప్ వద్దకు వచ్చే కస్టమర్లకు అమ్ముతు డబ్బులు సంపాదిస్తున్నాడని అన్నారు.గుర్తించి నేరం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగినది. ఆటో డ్రైవర్ యర్రంశెట్టి నవీన్ బక్తాలపురం గ్రామము, పెన్ పహాడ్ మండలము అతనిపై కూడా కేసు నమోదు చేసి ఇద్దరినీ రిమాండ్ కు తరలించడం జరిగినది. దీనిలో మొత్తం 11 లక్షల విలువగల గుట్కా సీజ్, 2 వాహనాలు సీజ్ చేయడం జరిగినది. ఇట్టి గుట్కా, ఖైని, టొబాకో లు తినటము వలన ప్రజలకు అనారోగ్యము కలుగుతదని అతనికి తెలిసి ఇట్టి వ్యాపారము చేస్తున్నానని చెప్పగా, అతని షాప్ నందు ఉన్న గుట్కా, ఖైని, టొబాకో బస్తాలను, అలాగే అట్టి రెండు ఆటొలను స్వాధీనపరచుకొనైనది. ఎవరైనా వ్యాపారులు ప్రజలకు అనారోగ్యము కలిగే ఇట్టి గుట్కా, ఖైని, టొబాకో లను అమ్మినచో వారిపై చట్టరిత్య తగుచర్యలు తీసుకొనబడును. అక్రమ వ్యాపారులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.ఇట్టి కేసును చేదించిన ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్,ఎస్ ఐ మహేంద్రనాథ్ ని, వారి సిబ్బందిని అభినందించనైనది. ఈ సమావేశంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు,డియస్పి రవి పాల్గొన్నారు.



# ముందస్తు అక్రమ అరెస్టులు విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేవు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

గ్రూప్ -2, గ్రూప్ -3,పోస్టులు పెంచి డిసెంబర్ లో వాయిదా వేయాలని నేడు సచివాలయము ముట్టడిలో భాగంగా ఓయూ జే ఏ సీ వ్యవస్థాపక అధ్యక్షులు విద్యార్థి నిరుద్యోగ గౌరవ అధ్యక్షులు రాజారాం యాదవ్, మండలములోని ఇస్కిళ్ళ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు వల్లమల్ల సూర్య ప్రకాశ్ ని అక్రమంగా అరెస్ట్ చేసి హైదరాబాద్ సౌత్ వెస్ట్ జోన్ సిటీ శాహినయత్ గుంజ్ పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రాజారాం యాదవ్,గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తా ఉంటే విద్యార్థులను ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నాడని తెలిపారు.. అక్రమ నిర్బంధాలు అరెస్టులు విద్యార్థి ఉద్యమాలను ఆపలేవని కొట్లాడే తెచ్చుకున్న రాష్ట్రంలో నిరంతరం విద్యార్థుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోట్లాడుతారని ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల ఉద్యమాన్ని ముందు నడిపిస్తామని తెలిపారు.

# నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ హౌస్ అరెస్ట్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన లో భాగంగా తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ని చందానగర్ పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేసి చందానగర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తుంటే నాయకులను ఎక్కడికక్కడే అరెస్టులు చేస్తూ ధర్మమైన ఉద్యమాన్ని అడ్డుకోవడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ కులగణన చేయాలని, అలాగే పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య కు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాను ఇలా అడ్డుకోవడం తగదని అన్నారు. ఏది ఏమైనా సెక్రటేరియట్ ముట్టడిని ఎవరు ఆపలేరని అన్నారు. సమస్యల పరిష్కారం జరిగే వరకు పోరాటం ఆగదని అన్నారు.

# ఉత్తమ శాస్త్రీయ సంగీత వేత్త డాక్టర్ చక్రవర్తుల రంగాచార్యుల దంపతులకు ఘనంగా సన్మానం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఆల్ ఇండియా రేడియో వారు దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఐదుగురు ఉత్తమ శాస్త్రీయ సంగీతవేత్తలలో సరస్వతీ మానస పుత్రులు కోదాడ పట్టణ ప్రముఖులు సాహితీవేత్త సంఘ పెద్దలు డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల రంగాచార్యులు ఉండటం మాకు ఎంతో గర్వకారణం అన్నారు. ఇతర రంగాలతో పాటు ,వారు, కర్ణాటక శాస్త్రీయ సంగీత రంగానికి చేసిన చేస్తున్న సేవ మరువలేనిదని అన్నారు ఈ సందర్భంగా వారిని శాలువా బొకేలతో ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి శ్రీనివాస్ రావు తెలుగు ఎన్నారై రేడియో వ్యాఖ్యాత కొండ్లే. రవి కుమార్ చిట్టిబాబు మునగాల శ్రీనివాసరావు బ్రాహ్మణపల్లి పవన్ కుమార్ కోదుమూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారపాల్గొన్నార.

# అమ్మ మాట అంగన్వాడీ బాట ప్రారంబించిన కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



పోచమ్మ మైదాన్ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారం అందరికీ అందేల చూడాలంటూ మంత్రివర్యులు కొండా సురేఖ సహకారం తో ఆధ్వర్యంలో కావలసిన అభివృద్ధికి తోడ్పడతానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రెండున్నర సంత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ లలో చేర్పించాలని ఈ నెల ఇరవై వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని డివిజన్ పిల్లల తల్లి దండ్రులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్లు అరుణరెక సౌభాగ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో డెంగ్యూ పంజా

## -జల్లెపల్లి గ్రామంలో డెంగ్యూ కేసులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని పలు గ్రామాలలో జ్వరం బాధితులు ఎక్కువ అవుతున్నారు. ముఖ్యంగా తిరుమల యపాలెం మండలం జల్లేపల్లిలో పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదయినాయి. ఇంటికో జ్వరం బాధితుడు ఉన్నారు. ఇటు నేలకొండపల్లి మండల ంలో పలు గ్రామాలలో సైతం పారిశుద్ధ్యం పూర్తిగా లోపించి దోమల బెడద నీటి నిల్వలతో జ్వరం బాధితులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా అనాసాగరం సదాశివపురం గ్రామాలలో సిమెంట్ రోడ్ల పైన పశువులు కట్టేస్తూ పెంట కుప్పలు పోస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. తీవ్ర దోమల సమస్యతో బాధపడుతున్నారు. పంచా యతీ కార్యదర్శులు ఏం పట్టనట్టుగా వ్యవహరి స్తున్నారు. నేలకొండపల్లి మండలంలో సైతం డెంగ్యూ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది.



### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతున్న వారిని జిల్లా కలెక్టర్ ముజ్జిమిల్ ఖాన్ తో కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు.వారికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలోని వీధుల్లో మంత్రి అధికారులు తిరిగి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. వానాకాలం సీజన్ ప్రారంభంలో జ్వరాలతో పాటు ఇతర జబ్బులు వస్తాయని కనీస జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.మంత్రి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ పంచాయతీ రాజ్ ఇ ఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత తహసీల్దార్ రామకృష్ణ ఎంపిడిఓ కె శేషాద్రి అధికారులు మెడికల్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

